RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



26 మార్చ్ 2025 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:253

## జస్టిస్ వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చ

## అఖిలపక్ష సమావేశానికి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పిలుపు



న్యూ ఢిల్లీ మార్చి 25 హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశంసించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చించేందుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్లు చెప్పారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.

## క్యాన్సర్ బాధితుడి మాటలకు మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు!



**హైదరాబాద్(ప్రజాబలం ప్రతినిధి మార్చి 25** క్యాన్సర్ తో బాధపడుతున్న ఓ యువకుడి చివరి కోర్కె నెరవేర్చారు మంత్రి శ్రీధర్ బాబు. క్రికెట్ కిట్ అందజేసి అతడి కళ్లలో ఆనందం చూశారు. అదే సమయంలో మంత్రి కళ్లు చెమర్చాయి. చావు అంచుల్లో ఉన్న ఆ యువకుడి పరిస్థితి చూసి మంత్రి కన్నీళ్లు పెట్టుకున్నారు. ఎలాంటి అవసరం ఉన్నా తనను సంప్రదించాలంటూ తల్లిదండ్రులకు సూచించారు. భారంగా ఆస్పత్రి వార్డు నుంచి ఆయన బయటకు వెళ్లారు.ఆస్పత్రిలో క్యాన్సర్ బాధితుడైన భౌత్ నితిన్ ని పరామర్శించేందుకు వెళ్లానని, అక్కడ జరిగిన సంఘటనతో తన కళ్లు చెమర్చాయని, ఆ యువకుడి మాటలు తమన మనసుని తాకాయంటూ మంత్రి శ్రీధర్ బాబు ట్వీట్ చేశారు. నితిన్ కి తాను అండగా నిలబడతానని మాటిచ్చారు.సార్, నాకు క్రికెట్ అంటే చాలా ఇష్టం. పెద్ద క్రికెటర్ కావాలని కలలుకన్నా. నాకో క్రికెట్ కిట్ ఇప్పించండి సార్" ఆస్పత్రిలో తనని పరామర్శించడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుతో నితిన్ చెప్పిన మాటలివి. నితిన్ సొంత ఊరు భూపాలపల్లి జిల్లా పాలిమల మండలం సర్వాయ్ పేట గ్రామం. కొన్నాళ్లుగా నితిన్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. తల్లిదండ్రులు వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది.

## డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది: వీహెచ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**డీలిమిటేషన్ పై స్పందించిన తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు. అన్ని రాజకీయ పక్షాలు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటించాలన్న వీహెచ్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఇటీవల చెన్నైలో వివిధ రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం కూడా జరిగింది.

డీలిమిటేషన్‌ను మరో 25 ఏళ్లు స్తంభింపజేయాలని దక్షిణాది రాష్ట్రాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ఎవరికీ నష్టం జరగని రీతిలో శాస్త్రీయ విధానం కనుగొనే వరకు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.ఈ అంశంపై తాజాగా తెలంగాణకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావు స్పందించారు. దేశంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహించబోయే డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అన్ని

## ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

## మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 25** ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు.బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.

### ఇంటింటికి జై భీం జై బాపు జై సవిధాన్ కార్యక్రమము

## ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిణ్‌రెడ్డి







**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు గాంధీ భవన్ లో ఇందిరా భవన్ లో జై భీం జై బాపు జై సవిధాన్ కార్యక్రమము ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిణ్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావ్ నాంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫేరోజ్‌ఖాన్ ,ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే విజయారెడ్డి మెట్టు సాయికూమార్ తదతరులు పాల్గోన్నారు.ఈ సందర్భంగా దాక్టర్ రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ ఎఐసీసీ ఆదేషానుసారం మల్లికార్జున్ ఖార్గే రాహుల్‌గాంధీ ఆదేషానుసారం ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది.

జై భీం జై బాపు జై సవిధాన్ కార్యక్రమము ఖైరతాబాద్ జిల్లా లోని ప్రతి నియోజకవర్గం ప్రతిమున్సిపల్ డివిజన్‌లలో ఇంటి ఇంటికి జై భీం జై బాపు జై సవిధాన్ కార్యక్రమము నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోషామహల్ నియోజకవర్గం నుండి గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోషామహల్ఎ బ్లాక్ అధ్యక్షులు శ్యామ్ సింగ్, సేవాదళ్ గోషామహల్ అధ్యక్షులు మనోజ్ సింగ్, గోషామహల్ డివిజన్ అధ్యక్షులు బబ్లూ సింగ్, గన్‌ఫౌండ్రీ డివిజన్ అధ్యక్షులు పి చంద్ర మోహన్ యాదవ్, ఎ బ్లాక్ జనరల్ సెక్రటరీ సి కిషన్ లాల్, జిహెచ్ఎంసి ఎస్సి సెల్ మాజీ వైస్ చైర్మన్ కోరీ రాధా కృష్ణ,గోషామహల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ముంద్రాయి శ్రీనివాస్, రంజీత్ సింగ్ ఠాకూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

In the loving memory of

Baddam Sadanandam Goud

( 3rd March 1940 - 18th March 2025)



కీర్తి శేషులు శ్రీ బద్దం సదానందం గారి **దశదిన కర్మ** తేది **27 March 2025** న జరుపబడును.
కావున తప్పకుండా హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

**Venue**: IMA Hall, 3rd Floor, Opposite Haridwar Hotel, Esamiya Bazar.

**Time**: మధ్యాహ్నం 12:30.

From,
Baddam Pramila
Sisters and Brother-in-laws
Sons and Daughter-in-laws
Daughters and Son-in-laws
Grand Daughters and Sons
Great Grand Sons and Daughters

ప్రజాబలం

26 మార్చ్ 2025 బుధవారం

# రైతులపై ప్రభుత్వాల చిన్నచూపు!

రాష్ట్రంలో ఏ ప్రాంతంలోకి వెళ్లినా పంటల సాగు ఖర్చు పెరిగిపోవడం, దిగుబడి తగ్గడం, మార్కెట్‌లో ధర లేకపోవడం, రైతుల దివాళాలు సర్వసాధారణం అయ్యాయి. అన్నింటికన్నా ముందు మార్కెట్లోకి వచ్చింది పత్తి. ఈ సంవత్సరం అకాల వర్షాలకు నల్లి తెగులు వచ్చి ఎకరానికి సరాసరిన 5 క్వింటాళ్ళకు మించి రాలేదు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది క్వింటాలుకు రూ.7521. కానీ ఖర్చు మాత్రం రూ.9400 అయ్యిందని పత్తి ఉత్పత్తిదారుల అసోసియేషన్ ప్రకటించింది. కానీ బయట వ్యాపారస్తులు కొంటున్న ధర రూ.5000 నుండి రూ.6500 వరకు ఉంటుంది. దీనికి అధికారులను కారణం అడిగితే పొడుగు పింజ పత్తి విదేశాలలో మనకన్నా తక్కువ రేటుకు దొరుకుతున్నదని, ప్రైవేట్ వ్యాపారస్తుల ద్వారా లక్ష బేళ్ల పత్తి తక్కువ రేటుకు దిగుమతి అయ్యిందని చెప్తున్నారు. దీనివలన పత్తి రైతులకు కాటన్ కార్పొరేషన్ ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. బడా వ్యాపారస్థులదే రాజ్యం అయిపోయింది. కాటన్ కార్పొరేషన్ కొనుగోలు కేంద్రాలను యార్డుల నుండి ప్రైవేట్ జిన్నింగ్ మిల్లులకు మార్చడం వలన రైతుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లయ్యింది. ఇప్పుడు కాటన్ దిగుబడి బ్రెజిల్‌తో పోల్చితే మన దేశంలో నాల్గవ వంతు మాత్రమే ఉందని, దానిని పెంచడానికి కొత్త బడ్జెట్‌లో 'కాటన్ మిషన్' అని ఒక కొత్త ప్రయోగాన్ని కేంద్ర ప్రభుత్వం చేయబోతున్నట్లుగా ప్రకటించింది. పత్తి రైతులకు రక్షణగా ఉండే విధంగా ఈ మిషన్‌ని నడిపితేనే రైతులకు ఉపయోగపడుతుంది. లేదంటే నిరుపయోగమవుతుంది. రోజురోజుకు పత్తి వ్యాపారస్థులు కోటీశ్వరులు అవుతున్నారు. పత్తి రైతులు ఆత్మహత్యల వైపు నెట్టబడుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనే బాధ్యతను వదిలివేస్తే జరిగే పరిణామాలు ఇవే. మిర్చికి నల్లి తెగులు వచ్చి ఎకరాకు సరాసరిన 5 క్వింటాలకు మించి దిగుబడి రాలేదు. గత సంవత్సరం సరాసరిన రూ.20 వేలు ఉన్న రేటు ఈ సంవత్సరం కూడా వస్తుందని రైతులు ఆశపడ్డారు. కానీ రూ.8 వేల నుండి రూ. 12 వేల మధ్యనే మార్కెట్ ఉన్నందున రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మార్కెట్‌కు వచ్చిన రైతులు క్వింటాలుకు రూ.11,781 కన్నా తక్కువకు అమ్ముకుంటే... ఆ తగ్గిన మొత్తాన్ని వారికి చెల్లిస్తామని ఒక పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ లోపుగా రూ.12,000కు దగ్గరగా ధరలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం గొప్ప పథకం అని ప్రవేశపెట్టినా అది పనికిరాదని తేలిపోయింది. ఆశతో ఉన్న మిర్చి రైతులు నిరాశకు గురయ్యారు. ఇప్పటికైనా రైతులు ఎదురు చూస్తున్న విధంగా క్వింటాకు రూ. 20 వేలు ప్రభుత్వాలు చెల్లిస్తేనే వారికి న్యాయం చేసినట్లు.ధరలు తగ్గిపోయి ఏమి చేయాలో తెలియని శనగ రైతులు కోల్డ్ స్టోరేజ్‌లకు చేర్చారు. కందులు, మినుములు, పెసలు గత సంవత్సరంతో పోల్చితే తక్కువ రేట్లే ఉన్నాయి. ఈ పంటలకు కూడా ధరల స్థిరీకరణ నుండి రాష్ట్ర ప్రభుత్వం సహాయం చేయాలి. ఇప్పుడు వచ్చిన నల్ల బెర్లి పొగాకును ఇంతవరకు ఏ వ్యాపారస్తులూ అడగడం లేదు. వ్యాపారులు కొంటారో, కొనరో అని రైతులు ఆందోళనగా ఉన్నారు. గత సంవత్సరం లాగా ధర బాగా ఉంటుందని ఆశపడిన పేద, కౌలు రైతులు ఎక్కువ ధరకు పొలాలు కౌలుకు తీసుకుని పొగాకు వేశారు. ఇప్పుడు ఈ పరిస్థితిని చూచి కౌలు రైతులు ఆందోళన పడుతున్నారు. కోకో రైతుల పరిస్థితి విచిత్రంగా ఉంది. మన రాష్ట్రంలో 10 వేల మంది రైతులు 50 వేల ఎకరాలలో కొబ్బరిలో అంతర పంటగా దీనిని వేశారు. గత సంవత్సరంలో కేజి 1000 రూపాయల నుంచి రూ.1050గా ఉన్న కోకో నేడు రూ.200 నుంచి రూ.300 మధ్యలో దోబూచులాడుతోంది. కాడ్‌బరీ, ఇతర కార్పొరేట్ కంపెనీలు కుమ్మక్కై సరైన ధరలు రాకుండా చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని పొగాకు లాగా ఓపెన్ ప్లాట్‌ఫారాలను ఏర్పాటు చేయడం, కనీస మద్దతు ధరను ప్రకటించడం, అవకాశం ఉన్నప్పుడు అంతర్జాతీయ మార్కెట్ ధర వచ్చేట్లుగా చేయాలని రైతులు కోరుతున్నారు. విశాఖ డెయిరీ ఆధారంగా జరుగుతున్న పాల రైతుల పోరాటం చూస్తున్నాం. రాష్ట్రమంతా 40 లక్షల కుటుంబాలు సంవత్సరానికి లక్ష కోట్లకు పైగా విలువైన పాలను ఉత్పత్తి చేస్తున్నారు. దాణా ధర, ఇతర ఖర్చులు పెరిగిపోయి పాడి రైతులకు గిట్టుబాటు కాకుండా పోయింది. దానికి తోడు ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం కారణంగా ప్రైవేట్ వ్యాపారస్తులు లాభపడుతున్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన లీటరుకు 5 రూపాయలు బోనస్, దాణా సగం రేటుకే సబ్సిడీని ఈ ప్రభుత్వమైనా ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. వాటి గురించి టిడిపి కూటమి ప్రభుత్వం చప్పుడు చేయడం లేదు.మన రాష్ట్రంలో 5 లక్షల ఎకరాలలో మామిడి తోటలు పూత రాలిపోయి రైతులు ఆందోళనలో ఉన్నారు. జీడి మామిడి రేటు పూర్తిగా ప్రైవేట్ వ్యాపారస్తులపరం అయిపోయింది. టొమాటో, ఉల్లి ధరల గురించి మాట్లాడకపోవడమే మంచిది. ఎప్పుడు ఏది ఆకాశానికి ఎగురుతుందో, పాతాళానికి పడిపోతుందో తెలియడం లేదు. కొబ్బరి, కాఫీ, మినుములు, పెసలు, చెరకు, పసుపు లాంటి పంటల ధరలకు దిక్కే లేదు.ఫ్రూట్స్ బాస్కెట్‌గా ప్రకటించిన రాయలసీమ గత ప్రభుత్వంతో పోల్చితే కొద్దిగా మెరుగైనప్పటికీ మార్కెట్ సౌకర్యాలుగానీ, ఎగుమతి సౌకర్యాలు గానీ కొత్త వంగడాలను పరిచయం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ప్రధాన పంట వరి ధాన్యం బస్తాకు రూ. 300 నుంచి రూ. 500 వరకు మద్దతు ధర కన్నా తక్కువ రేటుకు రైతులు తెగనమ్ముకుంటున్నారు. నేడు నెల్లూరు జిల్లాలో అదే చూస్తున్నాము. ఈ పంటల ధరలు దిగజారడానికి గల కారణాన్ని పరిశీలిస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల పట్ల ఉన్న చిన్నచూపు స్పష్టమవుతుంది. ఈ సమస్యలను అధిగమించడానికి ప్రభుత్వాలు సమన్వయంతో సహకారంతో చిన్న పేద రైతులు నిల్వ చేసుకోవడానికి సరైన గోడౌన్లు, పంటల స్థిరీకరణ నిధి అందుబాటులో ఉండేట్లుగా చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో స్థిరీకరణ నిధికి సున్నా చుట్టింది. ఇక మిగిలింది ప్రైవేట్ వ్యాపారస్తుల దయాదాక్షిణ్యాలు మాత్రమే. ఇలాంటి స్థితిలో కేరళ లాగా కనీస మద్దతు ధరల చట్టం, రుణ మాఫీ చట్టం రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఢిల్లీ చుట్టుపక్కల కనీస మద్దతు ధర కోసం జరుగుతున్న పోరాటాన్ని నీరుగారుస్తున్నారు. సంవత్సరానికి 2 నుండి 3 లక్షల కోట్లతో కేంద్రం కనీస మద్దతు ధరల చట్టం అమలు పరిస్తే వ్యవసాయంలో ఉన్న 60 కోట్ల మందికి రక్షణ కల్పించినట్లు అవుతుంది. చైనా, జపాన్‌లో లాగా పంటల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవడం వలన ఈ ధరల సంక్షోభాల నుండి వ్యవసాయాన్ని బయట పడవేయగలుగుతుంది. దేశాన్ని కాపాడగలుగుతుంది.

# లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 25** : లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ లతో కలిసి పి.సి.పి. ఎన్.డి.టి. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యుల ద్వారా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ, మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో "బ్రూణ హత్యలు ఆపేద్దాం..ఆడపిల్లలను రక్షించుకుందాం..." అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బామ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు.జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలలో తగ్గిన బాలికల నిష్పత్తిపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని,స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్కానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో అయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డ్‌డిస్క్ భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్-రేలకు సంబంధించిన వైద్యులు,సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, పిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని, ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఎ.ప్రసాద్, డాక్టర్ కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,ఎస్.ఓ. కాంతారావు,ఎన్.జి.ఓ.లు డాక్టర్ రాధిక, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు డాక్టర్ రమణ, సి.ఐ.ప్రమోదరావు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదవాలి

## మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 25:**కృషి, పట్టుదల, క్రమశిక్షణే మీ విజయానికి కారణమని, పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి, భవిష్యత్తు లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే స్ఫూర్తితో చదువుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు బోధించారు. మంగళ వారం కూకట్ పల్లి మండలంలోని బృందావన్ కాలనీలో కుత్బుల్లాపూర్ కు నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ గౌతం విద్యార్థులకు సూచించారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో కలెక్టరు ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజన శాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రంజాన్ మాసం ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందించాలని కలెక్టరు సూచించారు. స్టోర్ రూం లోని వంట సామాగ్రిని పరిశీలించి తడి తగలకుండా నిలువ చేయాలన్నారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ మార్కులను సాధించే విద్యార్థులకు భవిష్యత్తులో చదువుకునే కోర్సులపై మార్గదర్శకం అందిస్తూ వారికి అవసరమైన స్టడీ మెటీరియల్లు అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. పాఠశాల భవనానికి చెల్లించే అద్దెలో 5 శాతం మినహాయించి అవసరమైన చిన్న చిన్న మరమ్మత్తులను చేయించుకోవాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అనంతరం ప్రక్కనే నిర్వహిస్తున్న బాలానగర్ తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కూడా కలెక్టరు సందర్శించారు. అక్కడ కూడా విద్యార్థులతో మాట్లాడి వారికి మిగిలిన పరీక్షలు కూడా బాగా వ్రాయాలని మంచి మార్కులు సాధించాలని కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, కూకట్ పల్లి తహాసీల్దారు స్వామి, కాలేజీ ప్రిన్సిపల్ మాధవిలత, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితుడి మాటలకు

## మంత్రి శ్రీధర్ బాబు కన్నీళ్లు!

మొదటి పేజీ తరువాయి

ఆరోగ్యం మెరుగుపడలేదు సరికదా నానాటికీ క్షీణిస్తోంది. ప్రస్తుతం నితిన్ ఖాజగూడలోని స్పర్ష్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ క్రమంలో ఏం కావాలంటూ నితిన్ ని అడిగారు మంత్రి. తనకు క్రికెట్ కిట్ కావాలని అడిగాడు నితిన్. మంత్రి వెంటనే తన సిబ్బందిని పంపించి క్రికెట్ కిట్ తెప్పించారు.ఆస్పత్రి బెడ్ పై పడుకుని ఉన్న నితిన్ కి హెల్మెట్ పెట్టించి, చేతిలో క్రికెట్ కిట్ పెట్టారు. ఆ క్రికెట్ కిట్ చూసి నితిన్ ఉబ్బి తబ్బిబ్బైపోయాడు. తనకున్న అనారోగ్యం కూడా ఆ క్షణంలో అతడికి గుర్తు రాలేదు. చిన్నప్పటి నుంచి నితిన్ ఆటల్లో చురుగ్గా ఉండేవాడు. గల్లీ క్రికెట్ తోపాటు, కాలేజ్ గ్రౌండ్స్ లో జరిగే మ్యాచ్ లలో మంచి ప్లేయర్ గా పేరు తెచ్చుకున్నాడు. ప్రొఫెషనల్ క్రీడాకారుడిగా ఎదగాలనుకున్నాడు. కానీ విధి చిన్నచూపు చూడటంతో నితిన్ కి క్యాన్సర్ సోకింది. ఆ మహమ్మారితో పోరాటం చేస్తూ నితిన్ ఆస్పత్రిలో చేరాడు.నితిన్ కి క్యాన్సర్ సోకిందని తెలియడంతో మంత్రి శ్రీధర్ బాబు అతడిని కలిసేందుకు ఆస్పత్రికి వెళ్లాడు. బెడ్ పై అచేతనంగా ఉన్న నితిన్ ని చూసి చలించిపోయారు. అదే సమయంలో ఆ యువకుడి కోరిక విని ఆశ్చర్యపోయాడు. తనకు క్రికెట్ కిట్ కావాలంటూ నితిన్ అడగగానే వెంటనే తెప్పించి ఇచ్చాడు. ఆ యువకుడి చివరి కోర్కె తీర్చాడు. నితిన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు చొరవతో సంతోషపడ్డారు. తమ బిడ్డను ఎలాగైనా బతికించుకోవాలని వారు భావిస్తున్నారు. వారికి అవసరమైన సాయం చేస్తానని మంత్రి కూడా హామీ ఇచ్చారు. నితిన్ కి ఒక అన్నలాగా తాను అండగా నిలబడతానన్నారు శ్రీధర్ బాబు.

# సంస్కృతి ప్రతిరూపాలు అన్నమాచార్యుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు.అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వాఙ్మయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

## మూర్ఛరోగం పట్ల అవగాహన ఏదీ?

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున "ప్రపంచ మూర్ఛరోగ అవగాహన (లేదా ప్రపంచ పర్పుల్ డే) దినం" నిర్వహించడం జరుగుతోంది. ఎపిలెప్సీ లేదా మూర్ఛరోగ లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్యులకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ డే' నిర్వహించడం జరుగుతోంది. ఈ వేదికగా పౌర, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలను ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. విశ్వవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలం ఎపిలెన్స్ వచ్చే అవకాశం ఉందని ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మత కలిగిన స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాల మరణాలు కూడా చోటు చేసుకోవచ్చు. ఎపిలెప్సీ వ్యాధి నయం కావడానికి చికిత్స, మరిజ్వానా లేదా కన్నాబిస్ ఆధారిత మందులను వినియోగిస్తారు. కొన్ని సందర్భాల్లో ఎలాంటి చికిత్సలు కూడా పని చేయవని తెలుసుకోవాలి. మూర్ఛరోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టులు ఉండడం, కాళ్లు చేతుల కదలికల నియంత్రణ లేకపోవడం, భయపడడం, ఉద్రేక పడడం, అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటు ఒకేసారి మానేయడం లాంటి లక్షణాలు బయట పడతాయి. సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత అన్ని వయస్సుల వారిలో కనిపిస్తుంది. మహిళల కంటే పురుషులలో ఈ రోగం అధికంగా నమోదు అవుతున్నది. కేంద్ర నాడీమండల మెదడు సంబంధిత రుగ్మతల్లో మూర్ఛ రోగం 4వ అతి ముఖ్యమైనదిగా గుర్తించబడింది. భారత్‌లో 10 మిలియన్లకు పైగా మూర్ఛ రోగులు ఉన్నట్లు అంచనా. పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, అపోహలు, ఆరోగ్య కేంద్రాల కొరత, సుశిక్షితులైన సిబ్బంది లేకపోవడం, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లేకపోవడం లాంటి కారణాలతో మూర్ఛ వ్యాధిగ్రస్తుల సంఖ్య దినదినం పెరుగుతోంది. మెదడుకు గాయాలు, బ్రేయిన్ ట్యూమర్లు, సూక్ష్మజీవులు సోకడం లాంటి లక్షణాలతో ఎపిలెప్సీ మెదడుకు సంబంధించిన వ్యాధిగా గుర్తించారు. ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవిగానే గుర్తించబడ్డాయి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భిమలోనే రోగాన్ని గుర్తించడం లేదా గర్భిణీలు తగు వైద్య చికిత్సలు తీసుకోవడం, జ్వరంలో ఉష్ణోగ్రత పెరగకుండా చూసుకోవడం, బిపీ/షుగర్/స్థూలకాయ సమస్యలు లేకుండా చూసుకోవడం, పొగాకు/ఆల్కహాల్ దురలవాట్లకు దూరం జరగడం, మెదడుకు సూక్ష్మ జీవులు సోకకుండా చూసుకోవడం లాంటి చర్యలతో మూర్ఛరోగం కొంత వరకు అదుపు చేయవచ్చు. మూర్ఛవ్యాధి పట్ల కుటుంబ సభ్యులు, యువత, సామాన్య ప్రజల తగు అవగాహనను పొంది, రోగులకు ధైర్యాన్ని నూరి పోయడం, అపోహలను తుడిచేయడం లాంటివి చేయవచ్చు. అధిక జనాభా, పేదరికం, నిరక్షరాస్యత అధికంగా ఉన్న భారత్ లాంటి దేశాల్లో ఎపిలెప్సీ కేసులు అధికంగా నమోదు అవుతున్నాయి. ఇలాంటి ప్రమాదకర మూర్ఛ రోగాన్ని ముప్పేట దాడి చేసి పొలిమేరలు దాటే వరకు తరిమేద్దాం, ఎపిలెప్సీ కానరాని ప్రపంచాన్ని నిర్మించుకుందాం.

## ఆ ఊరికి ఏమైంది...

## గ్రామంలో ప్రతి ఇంటిలో క్యాన్సర్ పేషంట్

కాకినాడ, మార్చి 25,ఒకరికి కాదు.. ఇద్దరికి కాదు.. ఏకంగా గ్రామంలో సుమారు 200 మందికి పైబడే కేన్సర్ వ్యాధి లక్షణాలు నిర్ధారణ అవ్వడం కలవరానికి గురిచేస్తోంది.. వైద్యపరీక్షల ద్వారా 23 మందికి కేన్సర్‌ను గుర్తించిన అధికారులు గ్రామంలో ఉన్న పరిస్థితిని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతితోపాటు ఉన్నతాధికారులకు వివరించారు.. ఇంకా గ్రామంలో ఎంతమందికి క్యాన్సర్ ఉందో తెలుసుకునే ప్రయత్నంలో నిమగ్నమైన అధికారులు ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు.. ప్రాధమికంగా గ్రామంలో చాలా మంది చిన్నారుల్లో కూడా కాలేయ సంబందిత వ్యాధులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే బలభద్రపురంలో క్యాన్సర్ కోరల్లో ప్రజలు చిక్కుకుంటున్న పరిస్థితిపై అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీలో కూడా ప్రస్తావించడంతో దీనిపై ప్రభుత్వ, అధికార యంత్రాంగం కూడా ప్రత్యేక దృష్టిసారించిన పరిస్థితి కనిపించింది.. బలభద్రపురం గ్రామంలో క్యాన్సర్ కోరలు చాస్తోందన్న వార్త గ్రామంలో తీవ్ర భయాందోళనలు నెలకొంటున్న పరిస్థితి కనిపిస్తోంది.. తమ ఒంట్లో ఏ క్యాన్సర్ రాకాసి ఉందోనన్న అనుమానాలు ఆ గ్రామస్తుల మాటల్లో కనిపిస్తున్నాయి.. ఎందుకంటే ఈగ్రామంలోనే ఇప్పటికే 23 మంది క్యాన్సర్ బారిన పడడం గమనార్హం. ఇంకా సుమారు 200 మందికి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు సమాచారం. అయితే అధికారులు ఇంకా అధికారికంగా ధృవీకరించకపోయినప్పటికీ తూర్పు గోదావరి జిల్లా వైద్యశాఖ, కాకినాడ నుంచి వచ్చిన ప్రత్యేక వైద్య బృందాలు సారధ్యంలో గ్రామంలో 32 బృందాలుగా సర్వే చేస్తున్నారు.. అయితే ఇప్పటికే గ్రామంలో 23 మంది క్యాన్సర్ చికిత్సలో ఉండగా మరికొంత మందికి ఈ వ్యాధి ఉందన్న సమాచారంతో గ్రామంలో తీవ్ర భయాందోళన పరిస్థితి నెలకొంది.. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ పరిధిలోకి వచ్చే భలభద్రపురం గ్రామంలోనే గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీతో పాటు ఇతర పరిశ్రమలున్నాయి.. వీటినుంచి వెలువడే కాలుష్య వల్లనే గ్రామంలో ఈ భయంకర పరిస్థితులు నెలకొన్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్ధాలు భూగర్భంలో డంపింగ్ చేయడం వల్ల భూగర్భజలాలు కాలుష్యకాసారాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. బలభద్రపురం గ్రామంలో సుమారు 10 వేల మంది జనాభా ఉండగా ఎవ్వరిని కదిపినా క్యాన్సర్ కలవరం స్పష్టంగా కనిపిస్తోంది.. ఏప్రిల్ 2022లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బలభద్రపురం శివారు ప్రాంతంలో గ్రాసిమ్ ఇండస్ట్రీను ప్రారంభించారు.. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బలభద్రపురంలో క్యాన్సర్ కోరలు చాస్తోందని తన ప్రసంగంలో ప్రస్తావించారు. దీనిపై వైద్యఆరోగ్యశాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేకపోతే ఇప్పటికే గ్రామంలో చాలా మంది క్యాన్సర్ బారిన పడ్డారని, మరింత మందికి ఈ వ్యాధి ఉండే అవకాశం లేకపోలేదని, గ్రామంలో తక్షణ చర్యలు చేపట్టి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతోపాటు క్యాన్సర్ కారకాలను గుర్తించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోపాటు వైద్యఆరోగ్యశాఖ మంత్రికి విన్నవించారు..

చర్యలకు ఉపక్రమించిన ఆరోగ్యశాఖ

తూర్పుగోదావరి జిల్లా బలభద్రపురంలో క్యాన్సర్ కేసుల కలకలంపై రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. బలభద్రపురంలో అత్యధిక క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని అనపర్తి ఎమ్మెల్యే అసెంబ్లీలో పేర్కొన్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. దీంతో వెంటనే 31 మెడికల్ టీమ్ లను అక్కడికి పంపామన్నారు. నాన్ కమ్యూనకబుల్ 3.0 సర్వేలో భాగంగా నాన్ కమ్యూనకబుల్ డిసిజ్ క్యాన్సర్ స్క్రీనింగ్ మొదలు పెట్టామని వెల్లడించారు. ఇప్పటివరకు కోటి 93 లక్షల మందికి స్క్రీనింగ్ నిర్వహించగా వీరిలో లక్ష 45వేల 649 మంది వేర్వేరు క్యాన్సర్లతో భాదపడుతున్న అనుమానిత కేసులు వచ్చాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు."బలభద్రపురానికి సంబంధించి 10800 మంది జనాభాలో 3500 ఇళ్లు ఉన్నాయి. వీరిలో 2803 ఇళ్ల వద్దకు వెళ్లి 8830 మందికి పరీక్షలు చేయగా 38 కేసులు బయటపడ్డాయి. దీనిలో గతంలో క్యాన్సర్ ఉన్న కేసులు ఉన్నాయి. భారత్ లో 14 లక్షల 13 వేల కొత్త కేసులు వచ్చాయి. లక్ష జనాభాకు 367 మంది అంటే 10 వేలు జనాభా ఉన్న బలభద్రపురంలో 32 కేసులు ఉన్నాయి.అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాం. ఆయన అసెంబ్లీలో మాట్లాడటంతో మీడియాలో హైలెట్ అయ్యి అందరికీ తెలిసింది. అనపర్తి నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుంటే లక్షా 19వేల మందికి స్క్రీనింగ్ చేయగా 736 సస్పెక్టెడ్ కేసులు వచ్చాయి. క్యాన్సర్ ట్రీట్ మెంట్ ను 2022-25 మధ్య ఎన్టీఆర్ వైద్య సేవ కింద లక్ష 13 వేల 363 మందికి చికిత్స చేశారు. బలభద్రపురంలో క్యాన్సర్ అనుమానిత కేసులు అసాధారణంగా పెరగలేదు. స్క్రీనింగ్ ట్రైన్డ్ సీహెచ్ సెంటర్లలో ఉండే వారు చేస్తారు. ఆశా వర్కర్లు కాదు" అని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కృష్ణబాబు- ప్రిన్సిపల్ సెక్రటరీ, వైద్యారోగ్య శాఖ క్యాన్సర్ ను కన్ ఫామ్ చేయడానికి చేసే పరీక్ష బయాప్సీ మాత్రమే. మిగిలిన పరీక్షలన్నీ రూలౌట్ చేయడానికే. కేజీహెచ్, గుంటూరు, కర్నూలులో క్యాన్సర్ ట్రీట్ మెంట్ సౌకర్యాలు ఉన్నాయి. తొలి స్టేజ్ లో దయాగ్నోజ్ చేస్తే లైఫ్ స్పాన్ ను పెంచుకోవచ్చు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వాళ్లు కూడా ఓ టీంను బలభద్రపురం పంపారు. పర్యావరణ అంశాలు క్యాన్సర్ కు కారణం అంటే లంగ్స్, స్కిన్ ఎఫెక్ట్ కావాలి. ఆ తరహా క్యాన్సర్లు అక్కడ దయాగ్నోజ్ కాలేదు. ఇదే అంశంపై సీఎం కూడా రివ్యూ చేశారు.

## అక్కినేని, దుక్కిపాటిల అనుబంధం

దుక్కిపాటి మధుసూదనరావు ( జూలై 17, 1917 మార్చి 26, 2006) కు తెలుగు సినిమాతో 1940 నుంచే అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు సినీ జీవితాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్యుల్లో దుక్కిపాటి ఒక్కరు. అక్కినేనికి చిత్రసీమలో మార్గదర్శిగా నిలచి ఆయన నటునిగా సినీ చరిత్రలో నిలచి పోయేలా చేయడంలో ప్రధాన భూమిక పోషించారు దుక్కిపాటి. అన్నపూర్ణ పిక్చర్స్ పతాకంపై సినిమాలు సిర్మించిన ప్రముఖ తెలుగు నిర్మాత. దుక్కిపాటి 1951సెప్టెంబరు10వ తేదీన అక్కినేని నాగేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కొరటాల ప్రకాశరావు టి.వి.ఎ.సూర్యారావు లతో కలసి అన్నపూర్ణ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించి, మొదటి ప్రయత్నంగా "దొంగరాముడు" సినిమాను తీశారు. దుక్కిపాటి తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి అన్నపూర్ణ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్ ను చేశారు. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో దుక్కిపాటి మధుసూదనరావు జూలై 27, 1917 న సంపన్న వ్యవసాయ కుటుంబంలో గంగాజలం, సీతారామస్వామి దంపతులకు జన్మించారు. బందరు నోబుల్ కళాశాలలో బి.ఏ చదివారు. ఆంధ్రా యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించారు. చదువు పూర్తి చేసుకున్న దుక్కిపాటి, తాను కార్యదర్శిగా ఎక్సెల్సియల్ క్లబ్బు అనే నాటక సంస్థను ప్రారంభించారు. కోడూరి అచ్చయ్య, ఎం.ఆర్.అప్పారావు వంటి మిత్రులతో కలసి ఆ క్లబ్బు పక్షాన నాటకాలు విరివిగా ప్రదర్శించారు.ఎక్సెల్సియల్ క్లబ్బులో దుక్కిపాటితో పాటు పెండ్యాల, బుద్ధిరాజు శ్రీరామమూర్తి వంటివారు ఉండేవారు. వారి సహకారంతో ఆయన ఆశాజ్యోతి, సత్యాన్వేషణ, తెలుగుతల్లి వంటి సాంఘిక నాటకాలను రాయించి చేపట్టారు. అవి ఘన విజయాలను నమోదు చేసుకున్నాయి. ఆ సమయంలో దుక్కిపాటికి అక్కినేనితో పరిచయం విచిత్రంగా కలిగింది. అప్పటికే అక్కినేని ధర్మపత్ని చిత్రంలో నటించి వెనక్కి వచ్చేశారు. బుద్ధిరాజు శ్రీరామమూర్తి సలహాతో 'విప్రనారాయణ' నాటకంలో దేవదేవి పాత్ర పోషిస్తున్నారు. ఆ నాటక ప్రదర్శన చూసిన దుక్కిపాటి, తమకు కథానాయిక/స్త్రీ పాత్ర లేని లోటు తీరిందని అక్కినేనిని హీరోయిన్ని చేశారు. అలా వారంతా నాటకాల్లో బిజీగా ఉన్నప్పుడే ఘంటసాల బలరామయ్య ఓ రైల్వేస్టేషన్లో అక్కినేనిని చూసి తన సినిమాకు ఆయనే తగిన వ్యక్తి అని నిర్ధారించుకొని చిరునామా తీసుకొన్నారు. తర్వాత గుడివాడకు వచ్చి అక్కినేనికి కబురు చేశారు. దుక్కిపాటి, రామబ్రహ్మం (అక్కినేని సోదరుడు) ఇద్దరూ అక్కినేనిని ఘంటసాల బలరామయ్య వద్దకు తీసుకెళ్లారు. ఆయన వారిని మద్రాసు కొచ్చి 'ప్రతిభ' ఆఫీసులో సంప్రదించ మన్నారు. దుక్కిపాటి, మరో మిత్రుడు సూర్యప్రకాశరావుతో కలసి అక్కినేనిని తీసుకొని మద్రాసులో 'ప్రతిభ' ఆఫీసుకు వెళ్లగా, పేకేటి అక్కినేని స్వాగతించారు. అలా 'సీతారామ జననం'లో అక్కినేని హీరో అయ్యారు. ఆ తర్వాత దుక్కిపాటి, బలరామయ్య, చల్లపల్లి రాజాలతో కలసి గూడవల్లి రామబ్రహ్మం దగ్గరకెళ్లి అక్కినేనిని 'మాయాలోకం'లో చిత్రానికి తీసుకొమ్మని సూచించారు. దుక్కిపాటి మధుసూదనరావు తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి "అన్నపూర్ణ" పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్‌ని చేశారు. ఆ సంస్థ ద్వారా తొలిసారి "దొంగరాముడు" చిత్రం నిర్మించారు. కె.వి.రెడ్డి దర్శకత్వంలో అక్కినేని, సావిత్రల జంట కన్నుల పండువుగా నటించడంతో అది ఘనవిజయం సాధించింది. దుక్కిపాటి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తోడికోడళ్ళు, మాంగల్యబలం, వెలుగునీడలు, చదువుకున్న అమ్మాయిలు, ఇద్దరు మిత్రులు, డాక్టర్ చక్రవర్తి, ఆత్మ గౌరవం, పూలరంగడు, విచిత్రబంధం, ప్రేమలేఖలు, రాధాకృష్ణ, పెళ్లీడు పిల్లలు, అమెరికా అబ్బాయి... వంటి అద్భుతమైన చిత్రాలెన్నో దుక్కిపాటి నిర్మించారు. డాక్టర్ చక్రవర్తి చిత్రం రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన తొలి నంది అవార్డును అందుకోవడం విశేషం. అధిక చిత్రాలు ఘనవిజయం సాధించాయనడంలో సందేహం లేదు. తెలుగులో ద్విపాత్రాభినయం చేసిన మొదటి సినిమా "ఇద్దరు మిత్రులు". అన్నపూర్ణ సంస్థ నిర్మించే సినిమాలకు ఎక్కువగా ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించే వారు. దుక్కిపాటి తన సినిమాలలో కొర్రపాటి గంగాధరరావు, యుద్దనపూడి సులోచనరాణి, గొల్లపూడి మారుతీరావు, ముప్పాళ్ల రంగనాయకమ్మ (సంభాషణల రచయిత్రి), కె.విశ్వనాథ్ (దర్శకుడు), ఆశాలత కులకర్ణి, జి. రామకృష్ణ, జీడిగుంట రామచంద్ర మూర్తి, శారద వంటి కళాకారులను పరిచయం చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడానికి అక్కినేనితోపాటు దుక్కిపాటి మధుసూదనరావు ఎంతో కృషి చేశారు. అందుకే ప్రతిష్ఠాత్మకమైన రఘుపతి వెంకయ్య అవార్డుతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ని సత్కరించింది. అలా దుక్కిపాటి, అక్కినేని ఇద్దరూ తమ సంబంధం, బంధం, అనుబంధం అద్వితీయం అని నిరూపించారు. దుక్కిపాటి 90 యేళ్ళ వయసులో 26 మార్చి, 2006 రోజున మరణించారు.

## మాజీ ఎమ్మెల్యే వర్సెస్ ఎంపీ

గుంటూరు, మార్చి 25, చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడదల రజని, నరసరావుపేట టిడిపి ఎంపీ లావు కృష్ణదేవరాయలు మధ్య పరస్పర ఆరోపణలు జోరుగా సాగుతున్నాయి. వైసీపీలో హయాంలో ఆరోగ్యశాఖ మంత్రిగా మొన్న విడదల రజిని తన నియోజకవర్గంలో స్టోన్ క్రషర్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఏసీబీ కేసులు నమోదు చేసింది. రేపో మాపో విడదల రజని అరెస్టు తప్పదు అంటూ ప్రచారం జరుగుతోంది. దీనిపై భగ్గుమన్న రజని టిడిపి నేతలపై ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా ప్రస్తుత నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు తనపై కక్ష కట్టారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. స్థానికంగా ఉన్న స్టోన్ క్రషర్ యజమాని నుండి రెండు కోట్లకు పైగా డబ్బులు వసూలు చేశారనేది ఆమెపై ఉన్న ఆరోపణ.మాజీ మంత్రి విడదల రజని చేసిన ప్రధాన ఆరోపణ తన కుటుంబాన్ని ప్రస్తుత ఎంపీ లావు కృష్ణదేవరాయులు టార్గెట్ చేశారని తన ఫోన్ కాల్ డేటాను సేకరించే ప్రయత్నం కూడా గతంలోనే చేశారని జర్మనీలో ఉంటున్న తన మరిది ని కూడా కేసుల్లో ఇరికించే కుట్ర జరుగుతుందని. నిజానికి ఒకప్పుడు కృష్ణదేవరాయలు కూడా వైసిపి ఎంపిగానే ఉండేవారు. అప్పటినుంచే వారిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయి. 2020లో గురజాల పోలీస్ స్టేషన్లో తనకు అవమానం జరిగిందని దాని వెనక అప్పటి వైసీపీ ఎంపీ కృష్ణదేవరాయల అధికార దుర్వినియోగం ఉందని రజని ఆరోపించారు. తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో కృష్ణదేవరాయలు టిడిపిలోకి రావడం నరసరావుపేట ఎంపీగా గెలుపొందడం జరిగిపోయింది. మరోవైపు వైసీపీ ఓటమి పాలయ్యింది. అప్పటినుంచి తనను కేసుల్లో ఇరికించే కుట్రలు ఎక్కువ అవుతున్నాయని విడదల రజని ఆరోపిస్తున్నారు. తనపై విడదల రజని చేసిన ఆరోపణలకు ఢిల్లీలో ఎంపీ లావు కృష్ణ దేవరాయలు కౌంటర్ ఇచ్చారు. తనకు బూతులు రావని, మాజీ మంత్రి రజనీలా అబద్ధాలు ఆడడం రాదని ఆయన అన్నారు. రజిని కాల్ డేటా సేకరించి ప్రయత్నం తాను చేయలేదని తన ఇంట్లో కూడా మహిళలు ఉన్నారని వాళ్ళకో న్యాయం రజనీ కో న్యాయం అంటూ ఉండదని చెప్పుకొచ్చారు. రజినీ మాటలు వెనక ఎవరున్నారో తనకు తెలుసని చెప్పిన కృష్ణదేవరాయలు ఎవరో స్టోన్ క్రషర్ యజమాని ఇచ్చిన కంప్లైంట్ కు తనకు సంబంధం ఏంటని అన్నారు. తమ చాలా ఏళ్లుగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రభుత్వం నుంచి భూమిని తీసుకున్న సందర్భమే లేదని అన్నారు. పది రోజుల క్రితం విడదల రజని ఒక మధ్యవర్తి ద్వారా కేసులు నుంచి తనని తప్పించమని రాయబారం నడిపిన మాట వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. స్టోన్ క్రషర్ యజమాని నుండి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేస్తానని చెప్పిన మాట నిజమో కాదో రజిని చెప్పాలని ఆయన అన్నారు.చేసిందంతా చేసి ఇప్పుడు ఇలా తనపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదని చట్టం తన పని తాను చేసుకు పోతుందని కృష్ణదేవరాయలు మాజీ మంత్రికి కౌంటర్ ఇచ్చారు. తను వైసీపీ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా ఎవ్వరి పైనా ఎలాంటి విమర్శలు చేయలేదని తనను అనవసరంగా రెచ్చగొట్టొద్దని ఆయన స్పష్టం చేశారు. మరి రానున్న రోజుల్లో ఈ వివాదం ఇంకెన్ని టర్న్లు తీసుకుంటుందో చూడాలి.

## నల్లమల్లలో అలా నడుచుకుంటూ...

కర్నూలు, మార్చి 25 నంద్యాల జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో ఉగాది మహోత్సవాలు ఈనెల 27 నుంచి 31 వరకు వైభవంగా జరగనున్నాయి ఈ నేపథ్యంలో దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన పాదయాత్రగా కన్నడ భక్తులు వేలాది తరలివస్తున్నారు. నల్లమల అంతా ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. ఉగాది పర్వదినం సమీపిస్తుండటంతో శ్రీ గిరి మల్లయ్యను ధ్యాన మల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని అయితే అటవీ మార్గం మధ్యలో కొద్దిగా ఇబ్బంది ఉన్న ఏర్పాట్లు బాగున్నాయని కన్నడ భక్తులంటున్నారు. నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే కన్నడ భక్తుల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం మరోపక్క వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి కన్నడిగులు పాదయాత్రగా నడుచుకుంటూ వస్తున్న నేపథ్యంలో దేవస్థానం అధికారులు లక్షలు ఖర్చుపెట్టి కాలినడకన నల్లమల నుంచి వచ్చే కన్నడ భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు.పాదయాత్ర భక్తుల కోసం అడవిమార్గంలో రాళ్లు రప్పలు లేకుండా కాలినడకన వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రహదారి వెంట ట్రాక్టర్లతో నీరు చల్లుతున్నారు. భక్తులకు మార్గమధ్యలో దేవస్థానం సహకారంతో స్వచ్ఛంద సేవకర్తలతో అన్నదాన ఏర్పాటు చేశారు.

# శాపంగా మారిన సిన్సియారిటీ...

గుంటూరు, మార్చి 25, సీనియర్ నేత కన్నా లక్ష్మీనారాయణకు ఇక మంత్రి పదవి దక్కే అవకాశాలు లేవు. ఎందుకంటే ఇప్పటికే కాపు సామాజికవర్గం కోటాలో అనేక మంది ఉండటంతో ఆయనకు ఈ టర్మ్ లో మంత్రిపదవి దక్కడం అనేది అసంభవమేనని చెప్పాలి. ఇటు జనసేన, అటు బీజేపీ, మరొకవైపు టీడీపీలోనూ కాపు సామాజికవర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఎమ్మెల్సీ పదవుల విషయంలోనూ, మంత్రి పదవుల విషయంలోనూ కాపులకే ఈ మూడు పార్టీలు ఇప్పటికే ప్రాధాన్యత ఇచ్చాయి. దీంతో కన్నా లక్ష్మీనారాయణకు ఒకవేళ విస్తరణ జరిగినా మంత్రి పదవి దక్కే అవకాశం దాదాపు శూన్యమనే చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు కేబినెట్ లో ఇప్పటికే నలుగురు కాపు సామాజికవర్గానికి చెందిన వారుండటంతో పాటు నాగబాబుకు కూడా మంత్రి పదవి ఇస్తే ఐదుగురు అవుతారు. పవన్ కల్యాణ్, కందుల దుర్గేశ్ జనసేన నుంచి మంత్రి వర్గంలో ఉండగా, నిమ్మల రామానాయుడు, పొంగూరు నారాయణ టీడీపీ నుంచి ఉన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ పోస్టుల్లోనూ జనసేన నాగబాబుకు అవకాశమివ్వగా, బీజేపీ అదే సామాజికవర్గానికి చెందిన సోము వీర్రాజుకు ఇచ్చింది. ఇక కేబినెట్ లో ఉన్న నిమ్మల రామానాయుడు,నారాయణలు ఇద్దరూ చంద్రబాబుకు అత్యంత ఇష్టులు.నమ్మకమైన నేతలు. వారిని కాదని మరొక కాపు సామాజికవర్గం నేతకు మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదు. అందుకే కన్నా లక్ష్మీనారాయణ కు మంత్రి పదవి దక్కే అవకాశాలు దాదాపు మూసుకుపోయినట్లేనని ఏపీ పాలిటిక్స్ తెలిసిన వారు ఎవరైనా చెప్పక తప్పదు. సీనియర్ మోస్ట్ నేత అయిన కన్నా లక్ష్మీనారాయణ కాంగ్రెస్ లో ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా గుంటూరు జిల్లా కోటా కింద మంత్రి అయ్యే వారు. సీనియారిటీ మాత్రమే కాకుండా సామాజికవర్గం కూడా అదనపు బలం అయి కన్నా లక్ష్మీనారాయణకు ప్రతిసారీ మంత్రి పదవి దక్కేది. కానీ ఈసారి పార్టీలు మారినా, అధికారంలోకి వచ్చినా ఫలితం కనిపించడం లేదు. కన్నా లక్ష్మీనారాయణ రాష్ట్ర విభజనకు ముందు కూడా మంత్రివర్గంలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ రెండేళ్ల తర్వాత ఆయనను పదవి నుంచి తొలగించడంతో మనస్తాపం పొందిన కన్నా లక్ష్మీనారాయణ టీడీపీలో చేరారు. కన్నా లక్ష్మీనారాయణ జనసేనలో చేరతారని అనుకున్నా అనూహ్యంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడెల కుటుంబాన్ని కాదని సత్తెనపల్లి టిక్కెట్ ఇచ్చారు. ఇక అధికారంలోకి రాగానే తనకు మంత్రి పదవి గ్యారంటీ అనుకున్నారు. జిల్లా కోటాలోనూ... కానీ టీడీపీ కోటాలో దక్కించుకున్న ఇద్దరిలో నిమ్మల రామానాయుడు కాపు సామాజికవర్గమైనా మూడుసార్లు గెలిచి పార్టీకోసం అత్యంత నమ్మకంగా పనిచేశారు. పొంగూరు నారాయణను చంద్రబాబును వేరు చేసిచూడలేం. కాపు సామాజికవర్గంలో ఎక్కువ మంది నేతలుండటం వల్ల కన్నా లక్ష్మీనారాయణకు మంత్రి పదవి దూరమయిందనే అనుకోవాలి. ఆయన కూడా ఇక మంత్రి పదవి పై ఆశలు వదులుకున్నట్లే కనిపిస్తుంది. అందుకే పెద్దగా పార్టీలోనూ యాక్టివ్ గా ఈ మధ్యకాలంలో కనిపించడం లేదు. దీంతోపాటు గుంటూరు జిల్లా నుంచి నాదెండ్ల మనోహర్, నారా లోకేశ్ కేబినెట్ లో ఉండటంతో జిల్లా కోటాలోనూ అసాధ్యమనే చెప్పాలి. అందుకే కన్నాకు పాపం.. సీనియారిటీ కంటే సిన్సియారిటీ శాపంగా మారిందనే చెప్పాలి.

# పవన్ ప్లాన్ పక్కాగానే ఉందే...

ఏలూరు, మార్చి 25, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యూహం అదేనా? పదే పదే చంద్రబాబు నాయుడును పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెప్పడం వెనక కారణమేమై ఉంటుందన్న దానిపై ఆంధ్రప్రదేశ్ లో హాట్ టాపిక్ గా మారింది. ఆయన ఒక స్ట్రాటజీ ప్రకారమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, ముందుచూపుతోనే ఈ కామెంట్స్ తరచూ చేయడం వెనక కూడా దూరదృష్టి ఉందని అంటున్నారు.

చంద్రబాబు నాయుడు పట్ల తనకున్న అభిమానాన్ని పవన్ కల్యాణ్ చెబుతుంటే భవిష్యత్ లో తనకు టీడీపీ అనుకూలురు మద్దతు కూడా లభిస్తుందన్న కారణంతోనే చంద్రబాబు పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పదే పదే కోరుతున్నారని చెబుతున్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు ఒక రకంగా టీడీపీ శ్రేణులకు, నేతలకు కూడా కొంత ఇబ్బందికరంగా మారాయని చెప్పాలి. ఎందుకంటే చంద్రబాబు తమ అధినేత అయినప్పటికీ వారంతా నారా లోకేశ్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలన్న డిమాండ్ ఇటీవల కాలంలో ఊపందుకుంది. చిన్న స్థాయి నేతల నుంచి సీనియర్ నేతల వరకూ నారా లోకేశ్ ను ఉప ముఖ్యమంత్రిగా చేయాలని అంటున్నారు. అయితే అందుకు జనసేన క్యాడర్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పవన్ కల్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నారా లోకేశ్ కు డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పదవి ఇవ్వడమేంటని సోషల్ మీడియాలో ప్రశ్నించారు.అయితే చంద్రబాబును పదే పదే పొగడటంతో పాటు ఆయనే పదిహేనేళ్లుగా ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడం వెనక కూడా పవన్ కల్యాణ్ వ్యూహమేనంటున్నారు. తన వ్యాఖ్యలతో నారా లోకేశ్ డిప్యూటీ సీఎం పదవికి చెక్ పెట్టడమే కాకుండా, దరిదాపుల సమయంలో నారా లోకేశ్ ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా చూపించకూడదనే పవన్ కల్యాణ్ ఇలా చంద్రబాబును సీఎంగా కొనసాగాలంటున్నారన్న రాజకీయ విశ్లేషణలు మొదలయ్యాయి. దీనివల్ల టీడీపీ సానుభూతి పరులతో పాటు ఆ ఓటు బ్యాంకు కూడా తనకు భవిష్యత్ లో అండగా నిలుస్తుందన్న భావన ఆయనలో ఉందన్నారు. అందుకే చంద్రబాబు నాయుడుప పదిహేనేళ్ల సీఎం అంటూ పదే పదే వ్యాఖ్యలు చేస్తూ పవన్ టీడీపీలో కొందరి మైండ్స్ ను బ్లాంక్ చేస్తున్నారంటున్నారు. చంద్రబాబు నాయుడు కూడా పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలకు ఖుషీ అవుతున్నారు.

తనకు అండగా పవన్ కల్యాణ్ ఉంటారన్న నమ్మకంతో ఆయన జనసేనకు కూడా మంచి ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయి. అదే సమయంలో నేతలు అక్కడకక్కడా ఇబ్బంది పెట్టినా పవన్ కల్యాణ్ అండ తనకు అవసరమని భావిస్తున్న చంద్రబాబు పవన్ కల్యాణ్ విషయంలోనూ భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ పరంగా చర్యలు తీసుకునే అవకాశాలున్నాయి. దీంతో పాటు బీజేపీని కూడా టీడీపీతో కలసి ప్రయాణం చేసేందుకు పవన్ కల్యాణ్ ఉపయోగపడతారని, కూటమి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు వీలవుతుందన్న అంచనాల్లో చంద్రబాబు ఉన్నారని చెబుతున్నారు.

# రెడ్డి వర్గంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ఛాన్స్ దక్కెనా?

### ముస్లిం మైనారిటీకి ప్రాధాన్యత ? ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ మంత్రివర్గంలో చేరతారా

### రంగారెడ్డి జిల్లాకు న్యాయం ? మల్ రెడ్డి రంగారెడ్డికి కీలక పదవి దక్కుతుందా?

### ఐలయ్య, విజయశాంతి,ఇతర నేతలకు అవకాశం ఉంటుందా?

### ఎస్సీ, ఎస్టీ వర్గాలనుంచి గడ్డం వివేక్, బాలు నాయక్ పేర్లు పరిగణనలో!

### ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి వ్యూహం ? 2029 ఎన్నికల దిశగా కాంగ్రెస్ ముందుకు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణ రాజకీయాల్లో మంత్రివర్గ విస్తరణ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేను నెలలు పూర్తయినా,ఇంకా కాబినెట్ లో 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.

జిల్లాల వారీగా మంత్రి పదవులకు ఆశావహులు ఎక్కువవడంతో కాబినెట్ కూర్పు ఆలస్యమవుతుంది. తెలంగాణలోని ప్రధాన జిల్లాల నుంచి మంత్రి పదవులు ఆశిస్తున్నవారి జాబితాను పరిశీలిస్తేనల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి (రెడ్డి) ?ఇప్పటికే మంత్రిగా ఉన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి సోదరుడు. మంత్రి పదవి కావాలంటూ అసమ్మతి గళం వినిపిస్తున్నారు. మరో వైపు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య (బీసీ) ?బీసీ కోటా లో తనకు మంత్రి పదవి ఇవ్వాలని అధిష్టానం వద్ద లాబీయింగ్ చేస్తున్నారు. బాలు నాయక్ (ఎస్టీ) ? దేవరకొండ నియోజకవర్గం నుంచి ఎస్టీ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించా లని డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లా నుండి సీఎం రెవంత్ రెడ్డికి సమీప బంధువు సుదర్శన్ రెడ్డి మాజీ మంత్రి ఒక్క మంత్రి కూడా లేని తమ జిల్లాకు ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు..రెడ్డి వర్గంలో ఒక మంత్రి పదవి ఆయనకు దక్కే అవకాశాలు ఎక్కువ అనే చర్చ జరుగుతుంది.రంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం లేకపోవడం తో కేబినెట్ లో మంత్రి గా అవకాశం కల్పించాలని మల్ రెడ్డి రంగారెడ్డి (రెడ్డి) ?ఓ సి కోటా లో లాబీయింగ్ చేస్తున్నారు. మైనార్టీ లలో కూడా కాంగ్రెస్ కు ఒక్క ఎమ్మెల్యే లేకపోవడంతో ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ (ముస్లిం మైనారిటీ) ? ముస్లిం వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలనే కాంగ్రెస్ వ్యూహంలో కీలకమైన పేరుగా వినిపిస్తుంది..పెద్దపల్లి జిల్లా లో బలమైన నేత గా పేరున్నప్రేమ్ సాగర్ రావు (వెలమ)? వెలమ వర్గానికి మంత్రి పదవి ఖరారుచేసే అవకాశం ఉంది.మహబూబాబాద్ జిల్లా నుండి ఎస్సీ కోటా లో ఓ ఛానల్ అధినేత గడ్డం వివేక్ (ఎస్సీ మాల) ? ఎస్సీ వర్గానికి మంత్రి గా ప్రాతినిధ్యం ఇవ్వాలనే డిమాండ్ తో అధిష్టానం పరిశీలనలో బలంగా ఉంది.ఇప్పటికే కాబినెట్ లో ఉన్న పన్నెండు మంది మంత్రులలో రెడ్డి సామాజిక వర్గం నుండి ?నలుగురు,బీసీ వర్గం నుండి ఇద్దరు, ఎస్సీ వర్గం నుండి ఇద్దరు ఎస్టీ వర్గం నుండి ఒకరు,మిగతా ముగ్గురు ఇతర సామాజిక వర్గాల నుండి ఉన్నారు.కాంగ్రెస్ నుండి ముస్లిం ఎమ్మెల్యే లు ఒక్కరు కూడా గెలవకపోవడంతో ముస్లిం మైనారిటీలు ఎవరు మంత్రులుగా లేరు.మంత్రివర్గంలో మైనారిటీ వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడంతో కాంగ్రెస్ వ్యూహంలో ముస్లిం వర్గానికి ఒక మంత్రి పదవి ఖాయమని సమాచారం ఉంది.

ఇక తెలంగాణ మంత్రివర్గంలో బీసి మహిళా మంత్రుల సంఖ్య తక్కువగా ఉంది.కొండా సురేఖ తో పాటు ఎస్టీ కోటా లో సీతక్క మంత్రిగా ఉన్నారు. తాజాగా ఎమ్మెల్సీ గా ఎన్నికైన సినీ నటి విజయశాంతి కి బీసీ కోటా లో మరో మహిళా మంత్రిగా పదవి దక్కే అవకాశాలు ఉన్నాయి.

మొత్తంగా, తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కేవలం పదవుల పంపిణీ కాదని, రాబోయే ఎన్నికల వ్యూహానికి కీలకం అని స్పష్టమవుతోంది. రాబోయేరోజుల్లోఎవరెవరు మంత్రులు అవుతారు?ఏ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం దక్కుతుంది?, కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

# టూరిజం హబ్ గా విజయవాడ

విజయవాడ, మార్చి 25,అమరావతికి గేట్ వేగా ఉన్న విజయవాడను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సాహిత్య, పర్యాటక కేంద్రంగా విరాజిల్లిన విజయవాడకు.. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కృష్ణా తీరంలోని బెజవాడ నగరాన్ని వివిధ రంగాల సమగ్ర అభివృద్ధితోనూ పరుగులు తీయించాలని.. ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం అన్ని వర్గాల ప్రజలను భాగస్వాముల్ని చేసేందుకు.. ఎన్టీఆర్ జిల్లా అధికారులు పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నారు. దీనికి సంబంధించిన 10 ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.విజయవాడకు పుదుచ్చేరి తరహాలో బ్రాండింగ్ తీసుకురావడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. 'వైబ్రెంట్ విజయవాడ' పేరుతో ఒక లోగోను రూపొందించాలని అధికారులు భావిస్తున్నారు.

2.ప్రభుత్వ శాఖలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, హోటల్ అసోసియేషన్, ఇతర సంఘాల సహాయంతో పర్యాటక ప్యాకేజీని రూపొందించనున్నారు. విజయవాడలో ఉన్న పర్యాటక ప్రదేశాలను మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

3.మంటపం, గాంధీ కొండ, ప్రకాశం బ్యారేజీ, రాజీవ్ గాంధీ పార్కు, మొగల్రాజపురం గుహలు, ఉండవల్లి గుహలు, భవానీ ద్వీపం, కొండపల్లి కోట వంటి ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు. కనకదుర్గ అమ్మవారి దేవాలయం, మరకత రాజరాజేశ్వరీ దేవాలయం, వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం, ఆంజనేయస్వామి వారి దేవాలయం, ప్రసన్న గణపతి దేవాలయం, త్రిశక్తి పీఠం, రామలింగేశ్వర స్వామి దేవాలయం వంటి మతపరమైన పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేస్తున్నారు.

4.పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పర్యాటకులకు వసతి, రవాణా, ఆహారం, ఇతర సౌకర్యాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

5.విజయవాడ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం వివిధ ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తోంది. విజయవాడ పర్యాటక ప్రదేశాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

6.విజయవాడలో భవాని ద్వీపం మంచి టూరిస్ట్ స్పాట్. భవాని ద్వీపాన్ని ఒక గొప్ప పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. అక్కడ కొత్త పర్యాటక ఆకర్షణలను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

7.ప్రకాశం బ్యారేజీని కూడా పర్యాటక ప్రదేశంగా మార్చడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. బ్యారేజీ చుట్టూ పర్యాటక సౌకర్యాలు అభివృద్ధి చేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

8.విజయవాడలో ఉన్న చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆ ప్రదేశాలను పర్యాటకులకు ఆకర్షణీయంగా మార్చడానికి చర్యలు తీసుకుంటోంది.


9.విజయవాడ నగరంలోనే కాకుండా.. చుట్టూ కొత్త హోటళ్లు, రిసార్ట్‌లను నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. అలాగే బెజవాడ చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

10.విజయవాడకు దేశంలో ఎక్కడినుంచైనా సులభంగా చేరుకోవచ్చు. ఎయిర్, రైల్వే, రోడ్

# కర్నూలు మేయర్ పీఠంపై కన్ను

కర్నూలు, మార్చి 25, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ లో రాజకీయం రసవత్తరంగా మారబోతోంది. మేయర్ పీఠంపై కన్నేసిన టీడీపీ త్వరలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. మార్చి 19తో మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తి కావడంతో ప్రస్తుత మేయర్ పై అవిశ్వాసం పెట్టే దిశగా టీడీపీ వ్యూహాలు రచిస్తోంది. ఇక కర్నూలు మేయర్ కార్పొరేషన్ లో 52 కార్పొరేటర్లకు గాను ప్రస్తుతం టీడీపీకి ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిపి 24 మంది సభ్యులు ఉన్నారు.గతంలో 52 లో 43 డివిజన్లు గెలిచిన వైసీపీ.. మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. అయితే ఇటీవల ఆరుగురు కార్పొరేటర్లు టీడీపీతో టచ్ లో ఉన్నట్లు సమాచారం. దీంతో ఈ ఆరుగురు వైసీపీకి దూరమైతే ఆ పార్టీ సంఖ్యా బలం 37కి పడిపోనుంది. ఈ క్రమంలో మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు టీడీపీ పావులు కదుపుతోంది. పీఠాన్ని కోల్పోకుండా ఉండేందుకు వైసీపీ వ్యూహాలు రచిస్తోంది.కర్నూలు నగర మేయర్ పదవీ కాలం నాలుగేళ్లు పూర్తైంది. దీంతో టీడీపీ కూటమి మేయర్ పీఠాన్ని దక్కించుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. మేయర్ గా బీవై రామయ్య పీఠాన్ని కైవసం చేసుకునేందుకు కూటమి సన్నద్ధమైంది. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన కార్పొరేటర్లు కర్నూలు నగరానికి ఉన్నారు.మొత్తం 52 కార్పొరేటర్లు ఉన్నారు. 36 మంది కర్నూలు నగరానికి సంబంధించిన వారు, 16 మంది పాణ్యం నియోజకవర్గం, ముగ్గురు కోడుమూరు నియోజకవర్గానికి చెందిన వారు ఉన్నారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ ఉన్నారు. గతంలో 43 మంది కార్పొరేటర్లతో వైసీపీ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంది. మేయర్ దింపేసి పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి చూస్తోంది. 28 మంది కార్పొరేటర్ల బలం ఉంటే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అందులో భాగంగానే మేయర్ సీటుపై టీడీపీ కన్నువేసింది

# తమిళనాడులోకి జనసేన



చెన్నై, మార్చి 25, (న్యూస్ పల్స్) పవన్ కళ్యాణ్ కొద్ది రోజులుగా తమిళనాడులో సైతం హల్చల్ చేస్తున్నారు. పవన్ సనాతన ధర్మ పరిరక్షణకు బలమైన వ్యవస్థ కావాలని పోరాట బాట పట్టినప్పుడు తమిళనాడు నుంచి ఎక్కువగా విమర్శలు వచ్చాయి. తమిళ నేతలంతా పవన్ పై వ్యక్తిగత కామెంట్లకు సైతం దిగారు. నటుడు ప్రకాష్ రాజ్ అయితే బిజెపి అజెండా అంటూ అనుమానాలు కూడా వ్యక్తం చేశారు. మొన్నటికి మొన్న హిందీ భాష పై జరిగిన వివాదంలో కూడా పవన్ తమిళ నేతల తీరును తప్పు పట్టారు. అయితే దక్షిణాది రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర నేతలతో లేని విధంగా తమిళ నేతలతో పవన్ ఆగ్రహంగా వ్యవహరిస్తుండడం అనుమానాలకు తావిచ్చింది. అయితే పవన్ తమిళనాడులో జనసేన విస్తరించాలన్న ఆలోచనతో ఇదంతా చేసినట్లు ప్రచారం ప్రారంభమైంది. అందుకు తగ్గట్టుగానే పవన్ సైతం ఈ విషయంలో క్లారిటీ ఇచ్చారు.వరుసగా తమిళ నేతలతో జరుగుతున్న వివాదాల నేపథ్యంలో.. ఓ తమిళ టీవీ పవన్ కళ్యాణ్ ను ఇంటర్వ్యూ చేసింది. ఈ క్రమంలో తన జనసేన తమిళనాడులో విస్తరిస్తానని తేల్చి చెప్పారు పవన్ కళ్యాణ్. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే హిందీ భాషను తమపై బలవంతంగా రుద్దుతున్నారని తమిళనాడులో ఆగ్రహవేశాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో పవన్ చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. హిందీ నిర్బంధంగా నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళంతో పాటు హిందీని నేర్చుకున్నట్లు తెలిపారు.పవన్ హిందీ విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాష నేర్చుకోవడానికి లేని భయం.. దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్నించారు. నేతలు హిందీలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని మాత్రం విమర్శిస్తుంటారని తప్పు పట్టారు పవన్. మరోవైపు తమిళనాడులో బిజెపి తప్పకుండా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు పవన్. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చునని చెప్పారు. భవిష్యత్తులో తన జనసేన సైతం తమిళనాడులో విస్తరించే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారుఇటీవల జరుగుతున్న పరిణామాలతో తమిళనాడులో జనసేననుఅభిమానించేవారు పెరుగుతున్నారు. తమిళనాడు రాజకీయాల్లో భిన్న పరిస్థితుల నేపథ్యంలో పవన్ కళ్యాణ్ నాయకత్వాన్ని సైతం జై కొట్టిన వారు ఉన్నారు. అందుకే పవన్ తాజాగా ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీకి తమిళనాడులో కూడా విపరీతమైన అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాలను తమిళనాడు వాసులు ఎక్కువగా వాచ్ చేస్తుంటారు. డబ్బులు అవసరం ఉన్నన్ని రోజులు నటిస్తానని కూడా చెప్పుకున్నారు పవన్ కళ్యాణ్. రాజకీయాలతో పాటు సమానంగా సినీ కెరీర్ కొనసాగుతుందని.. అదే సమయంలో వివిధ రాష్ట్రాల్లో జనసేన విస్తరించనునట్లు కూడా చెప్పారు పవన్.

# మళ్లీ కవ్విస్తున్న చైనా

న్యూఢిల్లీ, మార్చి 25, (న్యూస్ పల్స్) భారత్?చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికి చర్చలు జరుగుతున్న వేళ, చైనామరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడింది. లద్దాఖ్ భూభాగంలోని కొంత ప్రాంతంలో రెండు కొత్త కౌంటీలుహెఆన్, హెకాంగ్ఏర్పాటు చేస్తున్నట్లు 2024 డిసెంబర్ 27న చైనా ప్రకటించింది. ఈ కౌంటీలు న్‌జియాంగ్‌లోని హోటన్ ప్రిఫెక్చర్‌లో ఉన్నప్పటికీ, వీటిలో కొంత భాగం భారత్ లద్దాఖ్‌లోని అక్సాయ్ చిన్‌లోకి చొచ్చుకొస్తుందని కేంద్రం ఆరోపిస్తోంది. దీనిపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, ఈ దురాక్రమణను ఎన్నటికీ సహించబోమని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తివర్ధన్ సింగ్‌పార్లమెంట్‌లో ఇలా వెల్లడించారు: "చైనా కౌంటీల ఏర్పాటు మా దృష్టికి వచ్చింది. ఈ కౌంటీల్లో కొన్ని భాగాలు లద్దాఖ్ పరిధిలోని భారత భూభాగంలోకి వస్తాయి. ఈ అక్రమ ఆక్రమణను మేం ఎప్పుడూ అంగీకరించలేదు. భారత సార్వభౌమత్వంపై మా స్థిరమైన వైఖరిని ఈ చర్యలు మార్చలేవు, చైనా బలవంతపు ఆక్రమణకు చట్టబద్ధతనూ ఇవ్వలేవు." ఈ విషయంలో భారత్ దౌత్య మార్గాల ద్వారా నిరసన తెలిపినట్లు ఆయన తెలిపారు. చైనా ఈ కౌంటీలతో పాటు సరిహద్దు ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులను కూడా చేపడుతోందని, దీనిపై తమకు సమాచారం ఉందని విదేశాంగ శాఖ వెల్లడించింది. అక్సాయ్ చిన్‌ను 1962 నుంచి చైనా నియంత్రిస్తున్నప్పటికీ, భారత్ దానిని తన భూభాగంగా భావిస్తుంది. ఈ కొత్త చర్యలు సరిహద్దు ఉద్రిక్తతలను మరింత పెంచే అవకాశం ఉంది.చైనా చర్యలకు ప్రతిస్పందనగా, భారత్ సరిహద్దు మౌలిక సదుపాయాలపై దృష్టి సారించింది. "గత దశాబ్దంలో సరిహద్దు అవసరాల కోసం బడ్జెట్‌ను పెంచాం. సరిహద్దు రహదారుల సంస్థకు మూడు రెట్లు అధిక నిధులు, సొరంగాలు, వంతెనల నిర్మాణం చేపట్టాం," అని కీర్తివర్ధన్ సింగ్ వివరించారు. 2020 గల్వాన్ ఘర్షణల తర్వాత ఉద్విగ్నంగా ఉన్న సంబంధాల నేపథ్యంలో, చైనా ఈ చర్యలు సరిహద్దు వివాదాన్ని మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.

# వైఎస్ పేరు తీసేసిన నోరెత్తని వైసీపీ

విశాఖపట్టణం, మార్చి 25, ఏపీలో వైఎస్ అనేది ఒక బ్రాండ్.. దివంగత నేత అమలు చేసిన సంక్షేమ పథకాలే ఆయనకు ఆ బ్రాండ్ క్రియేట్ చేశాయి. వైయస్సార్ బ్రాండ్ ఇమేజే వైసిపి ఆవిర్భావానికి పునాదులు వేసింది.. అయితే తండ్రి ఇమేజ్ ని కాపాడటానికి మాత్రం జగన్ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్న విమర్శలున్నాయి. వైయస్సార్ పేరును కనిపించకుండా చేయాలని జగన్ చూస్తున్నా పార్టీ నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా పనిచేసిన వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో తనదైన బ్రాండ్ చూపించగలిగారు. ప్రజా సంక్షేమ పథకాలు, ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం లాంటి ప్రజాకర్ష పథకాలను అమలుచేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నారు. అలాంటి వైఎస్‌కి ఇప్పుడు ఆదరణ కరువైనట్లు కనిపిస్తుంది. ఆ ఆదరణ, అభిమానం మిస్ అవుతుంది ప్రజల్లో కాదు.. పార్టీ పేరులో ఆ దివంగత నేత పేరు పెట్టుకుని రాజకీయం చేస్తున్న వైసీపీ నాయకుల్లో, కార్యకర్తల్లో.. వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత వెల్లువెత్తిన అభిమానంతో వీధికో విగ్రహం పెట్టారు.వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి పథకానికి ఆయన పేరు పెట్టారు. అధికారం కోసం, అధికారంలో ఉన్నప్పుడు పనిచేసిన వైఎస్ ఇమేజ్ అధికారం కోల్పోయిన వెంటనే తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. విశాఖ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ పేరు తొలగిస్తే ఆ పార్టీ నేతలు స్పందించిన తీరే అందుకు ఉదాహరణ.అధికారంలో ఉన్న సమయంలో విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి ఉన్న ఎన్టీఆర్ పేరుని తొలగించి వైయస్సార్ పేరు పెట్టింది జగన్ ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్టీఆర్ యూనివర్సిటీకి ఉన్న వైఎస్సార్ పేరుని తొలగించి మళ్లీ ఎన్టీఆర్ పేరును పెట్టింది. హెల్త్ యూనివర్సిటీ స్థాపించినప్పటి నుంచి ఎన్టీఆర్ పేరు ఉంది కాబట్టి తర్వాత వైఎస్ఆర్ పేరు మార్చినా ఎలాంటి విమర్శలు రాలేదు. కొత్త జిల్లాల ఏర్పాటులో కడప జిల్లాకు వైఎస్ఆర్ పేరు కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టి వైసిపి ప్రభుత్వం ఆ నాయకులకు గౌరవ ఇచ్చామని చెప్పుకుందివైఎస్ఆర్ చనిపోయిన తర్వాత ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్లో చర్చించి విశాఖలో ఉన్న ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ పేరు పెట్టారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 9 నెలల తర్వాత ఐపీఎల్ మ్యాచ్ల కోసం స్టేడియం రెనోవేషన్ చేస్తున్న సందర్భంలో స్టేడియానికి వైఎస్ పేరు తొలగించి ఏసీఏ, వీ డిసిఏ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం అని పేరు మార్చారు. ఇప్పుడు ఇదే పెద్ద రాజకీయ దుమారం లేపుతుంది. విశాఖలోని క్రికెట్ స్టేడియానికి వైఎస్ పేరు తొలగించడం, వైయస్సార్ జిల్లాకు కడప యాడ్ చేసి వైఎస్ఆర్ కడప జిల్లాగా ప్రతిపాదించడంతో వైఎస్ పేరు కనిపించకుండా, వినిపించకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం నిర్ణయించుకుందని వైసీపీ ఆరోపిస్తోందివిశాఖలోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంకు వైఎస్ఆర్ పేరు తొలగించిన వెంటనే వైసీపీ నాయకులు ఒక్కసారిగా కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఉత్తరాంధ్ర వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు విశాఖ క్రికెట్ స్టేడియం వద్దకు చేరుకుని ఆందోళన చేయాలని పిలుపునిచ్చారు. విశాఖ జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా ఉన్న మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆందోళనకు పిలుపునివ్వడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి మళ్లీ వైయస్సార్ పేరు పెట్టే రేంజ్లో ఆందోళన చేస్తారని అందరూ భావించారు.అయితే వైసీపీ నాయకులు ఇచ్చిన పిలుపు, చేసిన ఆందోళన కేవలం ఉనికిని కాపాడుకోవడానికి తప్ప.. నిజంగా వైఎస్ మీద అభిమానంతో కాదని స్పష్టమైంది. విశాఖ ఇంటర్నేషనల్ స్టేడియం దగ్గర వైసీపీ చేపట్టిన ఆందోళనకు కనీస స్పందన లేకపోవడం గమనార్హం.. వైసీపీ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న గుడివాడ అమర్నాథ్ తానే పిలుపునిచ్చారు కాబట్టి ఆందోళనకు హాజరవ్వక తప్పలేదు.. అమర్నాథ్‌తో పాటు అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్ కుమార్, చింతలపూడి వెంకటరామయ్య, అరకు మాజీ ఎంపీ గొట్టేటి మాధవి, విశాఖ నగర మేయర్ గొలగాని వెంకట కుమారి, కొంతమంది కార్పొరేటర్లు సహా.. మహా అయితే వంద మంది కార్యకర్తలు ఆ ఆందోళనలో కనిపించారు.విశాఖ నార్త్ వైసీపీ ఇన్చార్జ్ కేకే రాజును పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఆందోళనకు రాలేదు. కూటమి ప్రభుత్వంతో పాటు సొంత పార్టీ నాయకుల్ని తీవ్రస్థాయిలో విమర్శించే విశాఖ దక్షిణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ లాంటి వ్యక్తి కూడా ఆందోళనకు హాజరు కాకపోవడం ఎన్నో అనుమానాలకు తావిస్తోంది. దానికి తోడు ఉత్తరాంధ్ర వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ గా నియమితులైన మాజీ మంత్రి కురసాల కన్నబాబు సైతం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆ కార్యక్రమానికి దూరంగా ఉండటం విమర్శల పాలవుతోంది. పార్టీలోని కీలకమైన నాయకులే రాకపోతే సాధారణ కార్యకర్తలు ఎలా వస్తారు అనే చర్చ మొదలైంది.క్రికెట్ స్టేడియానికి వైఎస్ పేరు తొలగించడంతో ఇటు మీడియా ముందు, అటు సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన వైసీపీనాయకులు కార్యకర్తలు ఆందోళనలో పాల్గొనడానికి మాత్రం ఆసక్తి చూపించలేదు. స్టేడియానికి తన తండ్రి పేరు తొలగింపుపై వైసీపీ అధ్యక్షుడు జగన్ కూడా ఎక్కడా స్పందించలేదు. ఈ మధ్య సోషల్ మీడియా పోస్టులతో తన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి. కూటమి ప్రభుత్వం చేసిన పని కరెక్ట్ కాదని ఎక్స్‌లో పోస్ట్ కూడా పెట్టలేదు. కన్న కొడుకే అలా ఉంటే పార్టీ నాయకులు కార్యకర్తలకు అంతకంటే ఏం అభిమానం ఉంటుందిలే అన్న సెటైర్లు వినిపిస్తున్నాయ.వైయస్సార్ పేరు క్రికెట్ స్టేడియంకు పునరుద్ధరించాలంటూ పిలుపునిస్తే ఉత్తరాంధ్ర నుంచి, కనీసం విశాఖ జిల్లా నుంచి 100 మంది కార్యకర్తలు కూడా హాజరు కాలేదంటే వైసీపీ శ్రేణులకు దివంగత నేతపై ఏంత ప్రేమ ఉందో అర్థమవుతోందంటున్నారు. వైఎస్ పేరుని వైసీపీ రాజకీయంగా వాడుకుంది తప్ప.. ఆయన ఇమేజ్‌ను కాపాడాలని జగనే భావించడం లేదని.. జగన్‌కి ఎంత సేపు సెల్ఫ్ ఇమేజే ముఖ్యమన్న విమర్శలు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. వైఎస్ పేరు తొలగించారు కాబట్టి పార్టీ విమర్శలు పాలు కాకుండా ఉండడానికి ఓ ధర్నాకు పిలుపిచ్చి చేతులు దులుపుకున్నారని నెటిజన్లు దెప్పి పొడుస్తున్నారు.2024 ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన వైసీపీ తిరిగి అంతో ఇంతో ఫాంలోకి రావాలంటే ఏదో ఒక ఇష్యూ ఎత్తుకుని ఆందోళనలు, ఉద్యమాలతో ప్రజల్లో ఉండటానికి ప్రయత్నించాలి? అంది వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోకుండా ప్రభుత్వంపై ఎదురు దాడి చేయాలి. అయితే తన ప్యాలెస్ టూర్లకే పరిమితమవుతున్న జగన్ ప్రజాసమస్యలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఇప్పటికే పెరిగిపోతున్నాయి. ఇప్పుడు విశాఖ స్టేడియానికి తండ్రి పేరు తొలగించినా మాజీ ముఖ్యమంత్రి స్పందించే తీరిక లేకుండా పోయింది. ఆ ఇష్యూని వైసీపీ సరిగ్గా హ్యాండిల్ చేసుంటే వైఎస్‌కు ఉన్న ఇమేజ్‌తో వైసిపికి కూడా మైలేజ్ వచ్చేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే జగన్ నోరు మెదపలేదు.. పార్టీ శ్రేణులు స్పందించకపోవడంతో ఆందోళన తూతూ మంత్రంగా ముగిసి.. ఆ పార్టీ ప్రతిష్ట మరింత దిగజారిందంటున్నారు.. అదే ఇప్పుడు వైజాగ్ వాసుల్లో చర్చనీయాంశంగా మారింది

# రేవంత్ కొత్త టీమ్...?

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 25,** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది దాటిపోయింది. ఇంకా కొన్ని మంత్రి పదవులకు రాష్ట్రంలో అవకాశం ఉన్నా.. వివిధ కారణాలతో ఇప్పటి వరకు సాధ్యం కాలేదు. కానీ.. ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డి హుటాహుటిన ఢిల్లీకి పయనమయ్యి వెళ్లారు. ఆయన ఢిల్లీ టూర్ వెనుక కొత్త మంత్రుల ఎంపిక నిర్ణయం ఉందంటున్నారు విశ్వసనీయ వర్గాలు. తెలంగాణ పీసీసీ, ప్రత్యేక పార్టీ బాధ్యుల నుంచి అనేక మార్లు వివరాలు తెప్పించుకున్న పార్టీ కేంద్ర కమిటీ.. ఎట్టకేలకు తెలంగాణలో పెండింగ్ లోని మంత్రుల పదవుల్ని భర్తీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే.. సీఎం ఢిల్లీ పయనమవ్వగా.. నూతనంగా క్యాబినేట్ లోని ఆరుగురు కొత్తవారికి చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది.భారత రాజ్యాంగం ప్రకారం, రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య అసెంబ్లీ సభ్యుల మొత్తం సంఖ్యలో 15% మించకూడదు. ఈ లెక్కన తెలంగాణ క్యాబినేట్ లో గరిష్టంగా 18 మందికి మంత్రి పదవులు ఇచ్చేందుకు వీలుంటుంది. ముఖ్యమంత్రి పదవితో సహా మరో పద్దెనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయొచ్చు. ప్రస్తుతానికి.. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్‌లో 12 మంది మంత్రులే ఉన్నారు. ఇంకా.. 6 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. 2023 డిసెంబర్ 7న, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఆయనతో పాటు 11 మంది మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఆ సంఖ్యను ఇప్పటి వరకు పెంచలేదు.అనేక దఫాలుగా రాష్ట్ర క్యాబినేట్ విస్తరణపై విస్తృతంగా చర్చలు నిర్వహించారు. అయినా.. ఇప్పటి వరకు ఈ అంశం కొలిక్కి రాలేదు. కులాలు, మహిళలు సహా అనేక పరిమితుల్ని పరిగణలోకి తీసుకుని.. పార్టీలో సమాలోచనలు చేస్తున్నారు. అలా.. పూర్తి స్థాయి సన్నదత పూర్తయ్యాక.. కొత్తగా ఆరుగురికి రేవంత్ టీమ్ లో అవకాశం కల్పించాలని పార్టీ, రాష్ట్ర, కేంద్ర కమిటీలు నిర్ణయానికి వచ్చాయి. దీంతో.. ఎవరికి మంత్రి పదవులు దక్కుతాయోననే ఉత్కంఠ నెలకొంది. కాగా.. మంత్రులుగా ప్రమాణ స్వీకరం చేయనున్న వారి పేర్లు విశ్వసనీయ వర్గాల ద్వారా వెల్లడైంది.అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని జాబితాలోని పేర్లను కుదించుకుంటూ వస్తున్నారు. అలా.. చివరికి 6 పోస్టులకు 8 మంది ఆశావాహులు పేర్లు ఖరారైయ్యాయి.మంత్రివర్గ విస్తరణలో ఆశావహుల జాబితా

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా

1) గడ్డం వివేక్ వర్సెస్ ప్రేమ్ సాగర్ రావు

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా

2) మదన్ మోహన్ రావు వర్సెస్ సుదర్శన్ రెడ్డి

వరంగల్ జిల్లా

3) విజయశాంతి

మెదక్ జిల్లా

4) మైనంపల్లి రోహిత్ రావు

హైదరాబాద్ జిల్లా

5) అమీర్ అలీ ఖాన్

రంగా రెడ్డి జిల్లా

6) మల్ రెడ్డి రంగా రెడ్డి వర్సెస్ రామ్మోహన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్

7) వాకిట శ్రీహరి

ఉమ్మడి నల్లగొండ

8) కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

## కనీసం అవశేషాలు దొరుకుతాయా...

**మహబూబ్ నగర్ ప్రజాబలం ప్రతినిధి మార్చి 25,** శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో జరిగిన ప్రమాదంలో ఏడుగురు మృతదేహాల ఆచూకీ తెలియలేదు. దీంతో టన్నెల్ లోతప్పిపోయిన కార్మికుల కుటుంబాల్లో ఆందోళన నెలకొంది. ప్రమాదం జరిగి నెల రోజులు దాటుతున్నప్పటికీ ఇప్పటికీ మృతదేహాల ఆచూకీ మాత్రం లభించకపోవడం పై వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నాళ్లు ఇలా పడిగాపులు కాయాలంటూ వారు ప్రశ్నిస్తున్నారు. మరొక వైపు శ్రీశైలం టన్నెల్ లో సహాయక చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయి. దాదాపు పన్నెండు బృందాలు నిరంతరం టన్నెల్ లో సహాయక చర్యలు చేపడుతున్నా ఎటువంటి ఫలితం కనిపించడం లేదు టన్నెల్ లో తాజా పరిస్థితిని ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష చేయనున్నారు. ఉన్నతాధికారులు ఇచ్చే ఫీడ్ బ్యాక్ తో ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించనున్నారు. ఇప్పటి వరకూ టీబీఎం మిషన్ తొలగింపు, బురదను తవ్వకం పూర్తి కాకపోవడంతో మృతదేహాలు ఉంటాయని భావిస్తున్న ప్రాంతంలో తవ్వకాలు సాధ్యపడటం లేదు. రోబోలను పెట్టి తవ్వకాలు జరిపినా సాధ్యం కాకపోవడంతో ఇక కార్మికుల చేత తవ్వకాలు జరిపించాలని ఉన్నతాధికారులు భావించినా అది ప్రమాదకరంగా ఉండటంతో కొంత వెనుకంజ వేస్తున్నారు. బంధువులకు అప్పగించాలని... ఏడుగురు మృతదేహాలు ఇక లభ్యమయ్యే అవకాశాలు లేవు. కనీసం అవశేషాలు అయినా బంధువులకు అప్పగించాలన్న ఉద్దేశ్యంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు ఉన్నతాధికారుల తెలిపారు. మృతదేహాలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ బృందాల సహకారం తీసుకుంటామని, అవశేషాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగించడం తప్పని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఫిబ్రవరి 22న ఉదయం 8 గంటల ప్రాంతంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. టన్నెల్‌లో పని చేసేందుకు మె?త్తం 40 మంది కార్మికులు లోపలికి వెళ్లగా.. అకస్మాత్తుగా పైకప్పు కూలిపోయింది. ఈ ఘటనతో భయాందోళనకు గురైన కార్మికులు బయటకు పరుగులు తీశారు. వీరిలో 32 మంది ప్రాణాలతో బయటపడగా... 8 మంది సిబ్బంది లోపలే చిక్కుకుపోయారు. దీంతో రంగంలోకి దిగిన రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ర్యాట్‌హోల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా సహా.. దేశంలోని అత్యుత్తమ కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీలు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి.దాదాపు 15 రోజుల తర్వాత ఒకరి మృతదేహం దొరికింది. కేరళ కేడావర్ డాగ్స్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రాంతాలను గుర్తించి తవ్వకాలు జరపగా.. టీబీఎం (టన్నెల్ బోర్ మెషిన్) ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం మాత్రమే దొరికింది. మిగిలిన ఏడుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్న ఫలితం లేదు. ఈ సొరంగం ప్రమాదం దేశంలోనే చాలా అరుదైనదని నిపుణులు అంటున్నారు. సొరంగం మె?త్తం పొడవు 14 కి.మీ కాగా.. 13.85 కిలోమీటర్ల దగ్గర పైకప్పు కూలిపోయింది. మట్టి, రాళ్లు, బురద, సిమెంట్ దిమ్మెలు, నీరు, టీబీఎం శిథిలాలు 11వ కిలోమీటరు నుంచి 13.85 కిలోమీటర్ల వరకు ఎక్కడికక్కడ పేరుకుపోయాయి. నిమిషానికి 5 వేల లీటర్ల నీరు ఊరుతుండటంతో అందులోని మట్టి గట్టిగా మారింది. మట్టి గట్టిగా ఉండటం, పైకప్పు బలహీనంగా ఉండటంతో సహాయక చర్యలు జాగ్రత్తగా కొనసాగిస్తున్నారు.దేశంలోని ఉత్తమ కేంద్ర, రాష్ట్ర ఏజెన్సీల బృందాలు దాదాపు 1000 మందితో మూడు షిఫ్టుల్లో 24 గంటలూ పని చేస్తున్నాయి. అయినా సహాయక చర్యల్లో ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. దేశంలోనే అరుదైన సొరంగ ప్రమాదంగా నిపుణులు చెబుతున్నారు. మట్టి, రాళ్లు, బురద, సీసీ సెగ్మెంట్స్, నీరు, టీబీఎం శిథిలాలన్నీ సొరంగంలో 11వ కి.మీ. నుంచి 13.85 కి.మీ. వరకు పేరుకుపోయాయని.. వీటి ద్వారా సహాయక చర్యలకు ఆటకం కలుగుతోందని అంటున్నారు. కాగా, అందులో చిక్కుపోకుపోయిన ఏడుగుర ప్రాణాలతో ఉండే ఛాన్స్ లేదని.. వారి మృతేదాహాలను కడసారి చూపు కోసం బంధువులకు అప్పగించాలి కాబట్టి సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని రెస్క్యూ సిబ్బంది చెబుతున్నారు. టీబీఎం యంత్రాన్ని కట్ చేసి.. తవ్వకాలు జరుపుతున్నామని త్వరలోనే మిగిలిన ఏడుగురి ఆచూకీ కనుగొంటామని అంటున్నారు.

## జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం.. 40 వేల మిర్చి బస్తాలు దగ్ధం

జగ్గయ్యపేట మార్చి 25 ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. జగయ్యపేట మండలం తొర్రగుంటపాలెంలోని మిర్చి కోల్డ్ స్టోరేజీ గోడౌన్‌లో మంటలు చెలరేగాయి. క్రమంగా అవి గిడ్డంగి మొత్తానికి వ్యాపించడంతో భారీగా అగ్నికీలలు ఎగసిపడుతున్నాయి. దీంతో మిర్చి నిల్వలు దగ్ధమవుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. గోడౌన్‌లో సుమారు రూ.12 కోట్ల విలువైన మిర్చి నిల్వలు ఉన్నట్లు సమాచారం.కాగా, గోదామ్‌లో మొత్తం 40 వేల మిర్చి బస్తాలు ఉన్నాయని సమాచారం. అన్నీ కాలిబూడిదయ్యాయి. పొగ, మిర్చి ఘాటుతో పరిసర గ్రామాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తుమ్ములు, దగ్గుతో గ్రామస్తులు అవస్తలు పడుతున్నారు.

# పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడింది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు.ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక-నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది.దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడించింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75-100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.

# కొత్త బీజేపీ అధ్యక్షుడు ఎవరు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి మార్చి 25,** కేంద్ర మంత్రి, ప్రస్తుత తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిహుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. షెడ్యూలు ప్రకారం.. సికింద్రాబాద్‌లో జరిగే ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొనాల్సి ఉంది. దాన్ని రద్దు చేసుకొని మరీ ఢిల్లీకి వెళ్లారు. బీజేపీ తెలంగాణ అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు జరుగుతున్న ఈ సమయంలో కిషన్ రెడ్డి ఉన్నపళంగా ఢిల్లీకి వెళ్లడం చర్చనీయాంశంగా మారిందిప్రస్తుతం తెలంగాణలో బీజేపీ దూకుడు మీద ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయంతో.. కేడర్ కూడా జోష్‌లో ఉంది. అయితే.. కిషన్ రెడ్డి ప్రస్తుతం తెలంగాణ బీజేపీకి సారథ్యం వహిస్తున్నారు. అదే సమయంలో కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. దీంతో రెండు బాధ్యతలు నిర్వహించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ప్రచారం జరిగింది. కానీ వివిధ కారణాలతో ప్రకటన వాయిదా పడుతూ వస్తోంది.కమలం పార్టీ పెద్దలు.. కొత్త అధ్యక్షుడి ఎంపిక విషయంలో అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. ప్రాంతాలు, సామాజిక సమీకరణాలు వంటి అంశాలను లెక్కలోకి తీసుకుందని సమాచారం. నేతలందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళ్లే విధంగా ఉండే నాయకుడికి అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది.రాష్ట్ర అధ్యక్షుడి రేసులో చాలామంది నేతలు ఉన్నారు. ముఖ్యంగా డీకే అరుణ, ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరే కాకుండా.. రఘునందన్ రావు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కూడా అధ్యక్ష పగ్గాల కోసం గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికల పరిశీలకురాలుగా ఉన్న శోభా కరంద్లాజే ఇప్పటికే నేతల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఆ నివేదికను బీజేపీ పెద్దలకు అందించినట్టు సమాచారం.ఈసారి బీసీ నేతకు అధ్యక్ష బాధ్యతలు అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల గురించి పెద్ద చర్చే జరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా బీసీలను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. కాంగ్రెస్ బీసీ నేతకు పీసీసీ పగ్గాలు అప్పగించింది. దీంతో బీజేపీ కూడా బీసీ కార్డుపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఉగాది లోపే కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించే అవకాశం ఉందని.. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ సీనియర్ నేత ఒకరు చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎలక్షన్స్ కూడా సమీపిస్తున్నాయి కాబట్టి.. వీలైనంత త్వరగా కొత్త సారథిని ప్రకటిస్తారని వివరించారు. అటు కిషన్ రెడ్డి సెడెన్‌గా ఢీల్లీ వెళ్లటంతో ఇక ప్రకటన దాదాపు ఖాయమైందని తెలుస్తోంది. అయితే.. పార్లమెంట్ సమావేశాల కోసమే కిషన్ రెడ్డి ఢిల్లీ వెళ్లారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.

## రెండు లారీలు ఢీ..డ్రైవర్ కు తీవ్ర గాయాలు



పామర్రు – దిగమర్రు జాతీయ రహదారిపైపామర్రు (మ) కొండాయపాలెం వద్ద రోడ్డు ప్రమాదం జరగింది. ఆగి ఉన్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. ఢీకొన్న లారీ డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయాడు. డ్రైవర్ తోట్లవల్లూరు మండలం కలాసుమాలపల్లికి చెందిన గుంజ శ్రీనివాసరావు గా గుర్తించారు. ఎస్సై రాజేంద్రప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వరరావు, స్థానికులు మరో లారీకి తాళ్లు కట్టి క్యాబిన్ ఇరుక్కుపోయిన డ్రైవర్ను బయటకు లాగి ప్రాణాలు కాపాడారు. గాయపడిన డ్రైవర్ ను అంబులెన్స్ లో మచిలీపట్నం ఆసుపత్రికి తరలించారు.

## తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ సిబ్బంది నిరసన

విజయనగరం జిల్లా కేంద్రంలో నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో పనిచేస్తున్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం కెప్టెన్లు కు ఇస్తున్న 7780 రూపాయల జీతం చాలడం లేదని అన్నారు. మార్చి 31వ తేదీతో ముగిసిపోతున్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 టెండర్ ముగిసిపోవడంతో కొత్త టెండర్ విధానం లో 18500 జీవితం చేయాలని డిమాండ్ చేశారు.జీతాలు సకాలంలో అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు టెండర్లు ఆహ్వానించినప్పుడు డ్రైవర్స్ జీతాలని మునుగోడులోకి తీసుకొని టెండర్లు వేస్తారని ఆశిస్తూ ఎదురు చూస్తున్నట్లు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సిబ్బంది తెలిపారు. 102 డ్రైవర్లను 104 వాహనాలకు కూడా వాడు తున్నారని ఇది డ్రైవర్లకు మరింత బారమని అన్నారు.

## నిర్లక్ష్యంగా ట్రాక్టర్ డ్రైవింగ్? ప్రమాదంలో 15 మంది మృతి డ్రైవర్ కు పదేళ్ల కారాగార శిక్ష

యాదాద్రి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి 15 మంది ప్రాణాలు పోవడానికి మరో 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్, మరో వ్యక్తికీ 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్ కోర్టు జడ్జ్ తీర్పునిచ్చారు. శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల జరిమానా విధించారు. 2018 సంవత్సరంలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధి వేములకొండ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటను, వ్యవసాయ సామాగ్రిని తరలించడానికి మాత్రమే ఉపయోగించాల్సిన ట్రాక్టర్ ను చట్టబద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా ట్రాక్టర్ ను నిర్లక్ష్యంగా, జాగ్రత్తగా నడిపినట్లు మోపబడిన ఆరోపణలు రుజువు కావడంతో ఎస్సీ ఎస్టీ ఽ రెండవ అదనపు సెషన్స్ కోర్టు ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది

## క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్ క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లిలో ఘటన చోటు చేసుకుంది. గుండ్ల పోచంపల్లి కి చెందిన సోమేశ్ (29) క్రికెట్ బెట్టింగ్ లో రూ. రెండు లక్షలు పోగొట్టుకున్నాడు. మనోవేదనకు గురవుతున్న సోమేశ్, మంగళవారం గౌడవెల్లి పరిధిలో రైలు పట్టాలపై పడుకొని, ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## కొబ్బరి బొండాల ముసుగులో ఆవు దూడల రవాణా

నల్గొండ నకిరేకల్ మండలం కడపర్తి జాతీయ రహదారిపై అశోక్ లీలాండ్ వాహనం బోల్తా పడింది. దాంతో ఆవులు బయటపడ్డాయి. కొబ్బరి బొండాల రవాణా ముసుగులో ఆవు దూడలను ముఠా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. చిన్న వాహనంలో 12 దూడలను కట్టివేసి పైనుండి కొబ్బరి బొండాలు వేసి కబేలాకి తీసుకు వెళుతున్నారు ముఠా సభ్యులు. 12 ఆవు దూడల్లో ఒకటి మృతి చెందింది. రెండిటికి తీవ్ర గాయాలు అయ్యాయి. పారిపోతున్న వాహన డ్రైవర్ ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.

## బీసీ కమిషన్ చైర్మన్ ను కలిసిన కలెక్టర్



**వేములవాడ, మార్చి –25 (ప్రజాబలం ప్రతినిధి)**రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కమిషన్ చైర్మన్, సభ్యులు సిరిసిల్ల, వేములవాడలో పర్యటించనున్న సందర్భంగా వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ వారికి పుష్పగుచ్చం అందజేశారు.ఇక్కడ వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు తదితరులు ఉన్నారు.

# శారదా పీఠం అక్రమాలపై "సిట్" వేయాలి

**శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి**

**శారదా పీఠం పునాదులు కదులుతుండడం ప్రజా విజయం**

**– తెలుగు శక్తి చేసిన పోరాటాల ఫలితం ఇది**

**– పీఠం భూమి ఆక్రమణలో ఉందని పెందుర్తి తాసిల్దార్ అప్పట్లోనే ప్రకటన**

**– విషయం సున్నితమైనది కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాల కోసం నిరీక్షించారు**

**– ఎట్టకేలకు పీఠం మేనేజర్ కు ఆక్రమణల పై నోటీసులు జారీ**

**– ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకునే ముందుగా అక్కడి విలువైన సంపద తరలిపోయే ఛాన్స్**

**– అందుకే ముందస్తుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి**

**– శారదా పీఠం – వైయస్ జగన్ ప్రభుత్వం మధ్య క్విడ్ – ప్రో – కో**

**– వాస్తవాల నిర్ధారణకు "సిట్ " ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**



విశాఖపట్నం:శారదా పీఠం పునాదులు కదులుతుండడం తెలుగు శక్తి చేసిన పోరాటల వల్లనే సాధ్యమైందని, ఇది ప్రజల విజయమని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. ఇదే విషయమై మంగళవారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. ఆయన మాట్లాడుతూ శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలు కూల్చివెయ్యాలి తాము గతంలో శారదా పీఠం అక్రమాలపై పెందుర్తి తాసిల్దార్ తో పాటు జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. తాము చేసిన ఫిర్యాదుల ఫలితంగానే సర్వే నిర్వహించిన అనంతరం పెందుర్తి తాసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ.. శారదా పీఠంలో కొంతమేర భూమి ఆక్రమణలో ఉందని.. మీడియాకు తెలియజేశారన్నారు. అయితే విషయం సున్నితమైనది కావడంతో పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని.. వారి ఆదేశాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని అప్పట్లోనే ప్రకటించారన్నారు. ఇప్పుడు తాజాగా... శారదా పీఠంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 90లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉండగా అందులో 22 సెంట్లు ఆక్రమణకు గురైందని పెందుర్తి తాసిల్దార్ ఆనంద్ కుమార్ ప్రకటించారన్నారు. ఆక్రమిత స్థలంలో ఉన్న నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో సమాధానం చెప్పాలని.. శారదా పీఠం మేనేజర్ కు నోటీసు జారీ చేశారన్నారు.

ఒకవేళ తగిన సంజాయిషీ ఇవ్వని పక్షం లో ఆక్రమణలను తొలగించడంతో పాటు అక్రమిత స్థలంలో ఉన్న ఆస్తులను జప్తు చేస్తామని ఆ నోటీసులో ఎంఆర్ఓ పేర్కొన్నారని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో శారదా పీఠంలో విలువైన ఆస్తులు, డాక్యుమెంట్లు తరలిపోకుండా ఉండేందుకు పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎటువంటి గుర్తింపు లేని శారదా పీఠానికి అధిపతి అని చెప్పుకున్న స్వరూపనందకు.. వైయస్ జగన్ ప్రభుత్వానికి మధ్య క్విడ్ ప్రో కో జరిగిందన్నారు. ఇదే క్రమంలో భీమిలిలో కారు చౌకగా ఎకరా లక్ష రూపాయలు చొప్పున.. కోట్లాది రూపాయల విలువ చేసే భూములను వైయస్ జగన్ ప్రభుత్వం దారాదత్తం చేసిందన్నారు. అక్కడ ఆశ్రమం నిర్మిస్తానని చెప్పిన స్వరూపనంద వాణిజ్య అవసరాల కోసం ఆ స్థలాన్ని ఉపయోగించే ప్రయత్నం చేశారని బి.వి.రామ్ ప్రస్తావించారు. ఆ భూముల వ్యవహారంపై కూడా తాము ఫిర్యాదులు చేసామని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ప్రభుత్వం శారదాపీఠం మధ్య జరిగిన అక్రమ కార్యక్రమాలకు సంబంధించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విలేఖరుల సమావేశం లో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోడేపూడి దొరబాబు, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్, లాడి కిషోర్ కుమార్, డాక్టర్ కే.సురేష్, పీతల అప్పారావు, దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు బ్యూటిషన్ విభాగంలో ఉచిత ట్రైనింగ్





**ఛాంద్రాయణ్‌గుట్టా ప్రజాబలం ప్రతినిధి**:గత కొన్ని దశాబ్దాలుగా హైదరాబాద్ మహానగరంలో సంభవ్ పౌండేషన్ వారు లో"రియల్ కంపెనీ వారు ప్రభుత్వాన్ని సహాయ సహకారాలతో సమాజంలో ఉన్నటువంటి మహిళలకు బ్యూటిషన్ పట్ల పూర్తి అవగాహనతో స్వయం ఉపాధి కల్పించే విధంగా వారికి సంభవ్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ట్రైనింగ్

బ్యూటీ అండ్ హెయిర్ కేర్ ట్రైనింగ్ సికింద్రాబాద్, సంగీత్ చౌరస్తా, నియర్ బై సెంటెన్స్ హై స్కూల్ ఆపోజిట్ వారి కార్యాలయంలో కార్యనిర్వాహక సెంటర్

మేనేజింగ్ డైరెక్టర్ వరలక్ష్మి బ్యూటిషన్ పై పూర్తి అవగాహన కలిగినటువంటి ట్రైనర్లతో దాదాపు 150 నుండి 175 వరకు 5 (గ్రూప్లు) బ్యాచ్లుగా విభజించి వారికి

ఉచితంగా బ్యూటిషన్ కోర్సు నేర్పించడం జరుగుతుంది.

అలాగే శ్రీరామకృష్ణవేణి సేవా సొసైటీ మహిళ అధ్యక్షురాలు మరియు సుమిక్కు హెయిర్ అండ్ బ్యూటీ స్టూడియో నిర్వాహకురాలు (ప్రోపరేటర్) కొత్వాల్ సుష్మ

వచ్చే ఉగాది పండుగ తెలుగువారి నూతన సంవత్సర పురస్కరించుకొని

సంభవ్ ఫౌండేషన్ వారు మహిళలకు ఉచితంగా ట్రైనింగ్ చేస్తున్నటువంటి సేవలకు వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపి.

సంభవ్ ఫౌండేషన్ ద్వారా వచ్చే మహిళలకు వారికి అన్ని విధాలుగా సకల సౌకర్యాలు కల్పించి ఉచితంగా వారికి ట్రైనింగ్ మరియు స్వయం ఉపాధి (ప్లేస్మెంట్) కల్పించడం

జరుగుతుందని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

%ళ7:54 జూఎ, 25/3/2025ఠ% ం91 90598 98768: భారతీయ జనతా మజ్దూర్ సాంగ్ దక్షిణ భారత అధికార ప్రతినిధి మరియు శ్రీరామకృష్ణవేణి సేవ సొసైటీ అధ్యక్షులు అలాగే తెలంగాణ స్టేట్ హోంగార్డ్స్ అధ్యక్షులు

డాక్టర్ కొత్వాల్ దయానంద్ సంభవ్ ఫౌండేషన్ వారు మహిళలను వంటింటికే పరిమితం కాకుండా సమాజ స్పృహతో పూర్తి అవగాహన కల్పిస్తూ బ్యూటిషన్ లో ఉచితంగా వారికి ట్రైనింగ్ ఇచ్చి ప్రభుత్వపరంగా వారిని గుర్తించే విధమైనటువంటి సర్టిఫికెట్ ను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించే విధంగా ప్లేస్మెంట్ వారికి అన్ని రకాలుగా చేయూతనిస్తూ వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ సంభవ్ ఫౌండేషన్ వారి ఉచిత ట్రైనింగ్ సంబంధించిన బ్రోచర్ ను విడుదల చేసి సంతోషం వ్యక్తం చేశారు డాక్టర్ కొత్వాల్ దయానంద్

ట్రైనింగ్ లో ఉన్న మహిళలతో జరిగిన మీటింగ్ లో సమాజంలో మహిళల పట్ల ప్రజలు గౌరవ మర్యాదలతో మమేకమైతు మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుకు రావాలని అలాగే అనుకోని సంఘటనలు ఎదురైనప్పుడు సమయస్ఫూర్తితో ఆలోచించి ఆదర్శ స్ఫూర్తిమహిళలైనా వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి" రాణి రుద్రమదేవి" శ్రీమతి ప్రతిభా పాటిల్ అలాగే ఇందిర గాంధీ" అంతరిక్ష యోధురాలు సునీత విలియమ్స్" కరణం మల్లేశ్వరి" పి టి ఉష" సైనా నెహ్వాల్, కిరణ్ బేడి, ఉమిత్ బిన్ జోషి

ఇలాంటి విప్లవాత్మకైనా స్ఫూర్తి మహిళలని గుర్తించుకొని సమాజ స్పృహతో సమాజం పట్ల పూర్తి అవగాహనతో సరైన నిర్ణయాలు తీసుకొని మీ జీవితం సుఖాంతం చేసుకోవాలని చెప్పారు డాక్టర్ కొత్వాల్ దయానంద్

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంభవ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వరలక్ష్మి, మరియు శ్రీరామకృష్ణవేణి సొసైటీ అధ్యక్షులు మరియు మహిళ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొత్వాల్ సుష్మ దయానంద్ ట్రైనింగ్ ప్రతినిధిలు ఠాకూర్ యోగిత, సుమలత, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 25 :** జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.స్వచ్ఛభారత్లో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యంపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలని,వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పెయింటింగ్తో సహా అన్ని పనులను పూర్తి చేయాలని తెలిపారు. వ్యాపార,వాణిజ్య సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సులు,ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు, లే–అవుట్ల అనుమతులు, పారిశుధ్యం,కూరగాయల యార్కెట్,విద్యుత్ చార్జీలు,తైబజార్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇతర అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలకు అన్ని మార్గాలలో ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్.–2020 పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్.పరిధిలో చేపట్టిన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సరైన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించకండి

## పట్టణం లో ట్రాఫిక్ నియత్రణకు ప్రజలు సహకరించండి

## ట్రాఫిక్ నియంత్రణ పరికరాలను, యంత్రాలను,డ్రంక్ అండ్ డ్రైవ్ మెషీన్ లను సరఫరా చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** నిర్మల్ జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయం లో జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లకు ట్రాఫిక్ నియత్రణ పరికరాలను సరఫరా చేసిన జిల్లా ఎస్పీ.పట్టణంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సీసీటీవీ కెమెరాలతో నిఘా ఉంచటం జరుగుతుంది కనుక ప్రజలు ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలనీ మరియు అందరూ స్వచ్ఛందంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని తెలియజేసారు. ఈరోజు స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం లో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లా లో ట్రాఫిక్ నియాత్రణ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు.ముఖ్యంగా హెల్మెట్ లేకుండా వాహనం నడుపరాదని,రాంగ్ రూటు ప్రయాణం, ట్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదమని,సెల్ఫోన్ డ్రైవింగ్ మరియు రేష్ డ్రైవింగ్ వల్ల మీకే కాకుండా ఎదుటి వారి ప్రాణానికి కూడా ప్రమాదం అని తెలియజేసారు. పట్టణ ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ఎటువంటి ప్రమాదాలు జరుగవన్నారు.ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా, ప్రమాదాలు గురైనప్పుడు ప్రాణనష్టం తగ్గించడానికి ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్,రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఓ యూనస్ అలి, ఇన్స్పెక్టర్ లు అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, నైలు, గోపినాథ్,ప్రవీణ్ కుమార్,కృష్ణ,మల్లేష్, సమ్మయ్య,ఆర్ ఐ లు రాం నిరంజన్,శేఖర్, రామకృష్ణ,రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఎచ్.ఓ లు ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆర్డీవో




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 25** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 274 /275/276 గల నెంబర్ లలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు నివేషణ స్థలాలు కేటాయించారు. ఇట్టి స్థలంలో స్తోమతగల వారు ఇళ్ళ నిర్మాణం చేపట్టారు. ఇట్టి స్థలాలను తిరిగి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు అనుమతించడంతో మున్సిపల్ వారు నిరుపేద నీవేషణ స్థలాలలో డంపింగ్ యార్డ్ గా మార్చుకొని చెత్తను వేయడం జరుగుతుంది. సదరు బాధితులు గత సంవత్సరం నుండి మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమకు కేటాయించిన స్థలాలను వారికి ఇవ్వాలని తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు.




ఇందులో భాగంగా బాధితులు సోమవారం కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా కదిలిన అధికార యంత్రాంగం సర్వేనెంబర్ 274/275/276 లలో క్షేత్రస్థాయిలో హుజురాబాద్ ఆర్డీవో ఎస్ రమేష్ బాబు, విచారణ చేపట్టారు. ఆర్డీవో పరిశీలనకు వస్తున్నట్టు తెలుసుకున్న సదరు బాధితులు డంపింగ్ యార్డ్ కు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆర్డీవో వద్ద తమ గోడును వెల్లబుచుకున్నారు దీనిపై ఆర్డీవో ఎస్ రమేష్ బాబు స్పందిస్తూ ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగేలా చర్యలు చేపడుతామని ఇందులో డంపింగ్ యార్డ్ కు ఎంత భూమిని కేటాయించారో మిగతా వాటికి ఎంత స్థలాన్ని కేటాయించారు క్షుణ్ణంగా పరిశీలించి దీనిపై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్క బాధితునికి శాశ్వత పరిష్కారం చూపుతామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఆర్డీవో వెంట జమ్మికుంట ఎమ్మార్వో గట్ల రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్, రెవిన్యూ అధికారులు టౌన్ ప్లానింగ్ అధికారులు మున్సిపల్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. బాధితులు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఇకనైనా స్పందించి డంపింగ్ యార్డ్ ఇక్కడి నుండి తరలించి తమ నివేషణ స్థలాల్లో హద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగిశెట్టి వెంకన్న,పిక్కల కమల,ఏ సరిత, కృష్ణవేణి,ఎన్ పద్మ, రాజ్యలక్ష్మి,సతీష్,ఆకుల రాజేందర్, మంద సమ్మయ్య, లతోపాటు సుమారు 100 మంది బాధితులు పాల్గొన్నారు.

ఏ సరిత, కృష్ణవేణి,ఎన్ పద్మ, రాజ్యలక్ష్మి,సతీష్,ఆకుల రాజేందర్, మంద సమ్మయ్య, లతోపాటు సుమారు 100 మంది బాధితులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట కోర్టు విధులు బహిష్కరణ నిరసన

## న్యాయవాదిపై దాడిని ఖండించండి

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 25 :** హైదరాబాద్‌లోన సోమవారం చంపాపేటలో జరిగిన న్యాయవాది ఎర్ర బాబుపై జరిగిన దారుణమైన దాడి,హత్యను ఖండించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గడికొప్పుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకట్ రాజేశ్వర్,గాండ్ల సత్యనారాయణ,వొజ్జల నళినీకాంత్,అఫ్జల్ బియ్యబానీ,నాయిని సత్య గౌడ్,షఫీక్,గుండారపు పద్మ,సీనియర్ న్యాయవాది కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## భార్యను నరికి చంపిన భర్త ,రైలు కిందపడి ఆత్మహత్య

కడప వల్లూరు మండలం అంబవరం ఎస్సీ కాలనీలో భర్త చేతిలో భార్య మృతి చెందింది. భార్యను భర్త యర్రగుడి పాడు చెన్నకేశవ విచక్షణ రహితంగా కత్తితో నరికాడు. భార్య సుజాత అక్కడికక్కడే మృతి చెందింది. గత రెండు రోజుల నుండి భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతున్నట్లు స్థానికుల సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న కమలాపురం సిఐ ఎస్.కె రోషన్ విచారణ చేస్తున్నారు. భార్యను చంపిన భర్త ఎర్రగుడిపాడు చెన్నకేశవ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.






మంగళవారంనాడు న్యూఢిల్లీలోని ఇందిరా భవన్ ఏఐసీసీ కార్యాలయంలో ముఖ్యమంత్రిఏనముల రేవంత్ రెడ్డి ని శాలువాతో సత్కరించిన టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ ఖైరతాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షంబుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్ లు

# న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా విధులు బహిష్కరించి న్యాయవాదులు




**కరీంనగర్ ప్రజాబలం ప్రతినిది** రంగా రెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న ఇజ్రాయిల్ అనే న్యాయవాది పై దస్తగిరి అనే నిందితుడు తన పై కేసు పెట్టించాడని కక్షపెంచుకొని కత్తితో దాడి చేసి హత్య చేసినందుకు న్యాయవాది హత్య నిరసిస్తూ కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల పై దాడులు తరచూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, న్యాయం చేస్తున్న న్యాయవాదులకే రక్ష లేకుండా పోయిందని, వెంటనే ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టం తెచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రఘువీర్, కటకం రాజేందర్, బెజ్జంకి శ్రీకాంత్, సీనియర్ న్యాయవాదులు కొరివి వేణుగోపాల్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌పై మరోసారి నోరు పారేసుకున్న కెనడా

## సా ర్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆరోపణ

న్యూ డిల్లీ మార్చి 25భారత్‌పై కెనడా మరోసారి నోరు పారేసుకుంది. ఆ దేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆ దేశ స్పై ఏజెన్సీ ఆరోపించింది. భారత్‌తోపాటు చైనా, రష్యా, పాకిస్థాన్ దేశాలు కూడా ఆ ప్రయత్నం చేయొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వానెస్సా లాయిడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.‘త్వరలో మా దేశంలో జరగబోయే ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు పీఆర్‌సీ (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగించే అవకాశం ఉందని మాకు సమాచారం ఉంది. ఈ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ఉద్దేశం, సామర్థ్యం భారత ప్రభుత్వానికి కూడా ఉందని మేం భావిస్తున్నాం. రష్యా, పాకిస్థాన్ దేశాల కూడా ఆ ప్రయత్నాలు చేయొచ్చు’ అని లాయిడ్ ఆరోపించారు.కాగా.. గతంలో కెనడా ఇలాంటి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 2019, 2021లో జరిగిన ఎన్నికల్లో భారత్, పాకిస్థాన్ దేశాలు జోక్యం చేసుకున్నట్లు కెనడా సెక్యూటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఆరోపణ చేసింది. ఈ ఆరోపణలపై ఆ దేశం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో భారత్ జోక్యం చేసుకోలేదని తేలింది. కెనడా ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని, ప్రధాని జస్టిస్ ట్రూడో విజయంలో ఆ దేశ పాత్ర ఏమీ లేదని కెనడా విచారణాధికారులు వెల్లడించారు.2021లో జరిగిన జాతీయ ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని గుర్తించామని కెనడా సీనియర్ అధికారుల బృందం పేర్కొన్నది. అయితే గత రెండు ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకున్నట్లు గుర్తించామని కెనడా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు గతంలో వచ్చిన ఆరోపణలను ఇండియా అప్పట్లోనే కొట్టిపారేసింది. ఇతర ప్రజాస్వామ్య దేశాల వ్యవహారంలో జోక్యం చేసుకోబోమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి భారత్‌పై ఒట్టావా అలాంటి ఆరోపణలే చేయడం గమనార్హం.

## రాజన్న ఆలయంలో వైభవంగా రాములోరి కళ్యాణం ఏర్పాట్లు.

## అధికారుల సమావేశంలో సూచించిన వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ) ప్రతినిధి:–** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ యందు తేదీ30-03-2025 నుండి06-04-2025 వరకు 8 రోజులపాటు ఉగాది మరియు శ్రీరామ నవరాత్రి ఉత్సవములు వైభవంగా నిర్వహించుటకు మంగళవారం రోజున ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ నందు వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు మరియు సంబంధిత ప్రభుత్వాధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా శ్రీరామనవమి రోజున రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం అశేషంగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆర్డిఓ రాజేశ్వర్ అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో రాజన్న ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ నవమికి వచ్చు భక్తులకు మంచినీటి సరఫరా మరియు ప్రత్యేక క్యూ లైన్ ల ఏర్పాటు, పారిశుద్ధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లు నిర్వహించబడును అని తెలియజేశారు.

వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి అనారోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ వారిని కోరారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు అరటి పండ్లు మరియు అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాణా అధికారి వినోద్ రెడ్డి తెలిపారు.

మహాశివరాత్రి జాతర ఏవిధంగానైతే అన్ని శాఖలు సమన్వయతో విజయవంతం చేశారో, అదేవిధంగా శ్రీరామనవమి రోజున కళ్యాణ మహోత్సవం అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆర్డీవో రాజేశ్వర్ సమావేశంలో హాజరైన వివిధ శాఖల అధికారులను కోరారు.

## న్యాయవాదిని అతి దారుణంగా చంపడం పిరికిపంద చర్య.

### చంపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి.

### వేములవాడలో హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ.

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం), ప్రతినిధి:–** సోమవారం రోజున రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఎర్రబాపు ఇజ్రాయల్ ను హైదరాబాద్ నగరంలోని చంపాపేట ప్రాంతంలో పట్ట పగలు నడిరోడ్డుపై దస్తగిరి అనే వ్యక్తి కత్తులతో అతి దారుణంగా పొడిచి చంపడాన్ని నిరసిస్తూ వేములవాడలో న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. మంగళవారం రోజున హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో కలిసి నిరసన తెలిపిన అనంతరం సదానంద మాట్లాడుతూ దేశంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని, న్యాయస్థానాలలో కక్షిదారుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న న్యాయవాదులను చంపడం దారుణమైన చర్య అని, న్యాయవాదిని అతి దారుణంగా పొట్టన పెట్టుకున్న దస్తగిరి పై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే అమలులోకి తీసుకువచ్చి, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరి అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, పురుషోత్త, గోపికృష్ణ, ప్రతాప సంతోష్, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, గౌంటి శంకర్, కటకం జనార్ధన్, రేగుల రాజ్ కుమార్, గుజ్జే మనోహర్, పంపరి శంకరయ్య, అనిల్, వడ్లకొండ శ్రీకాంత్, కనికరపు శ్రీనివాస్, హరీష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాది అన్నపూర్ణ పాల్గొన్నారు.

## హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ) ప్రతినిధి:–** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, పశు వైద్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. హనుమాజీపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారీ విధానం, స్టోర్ రూమ్, తరగతి గదులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచాలని ఆయన ఆదేశించారు. అక్కడ నుండి నేరుగా లింగంపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంతమంది పిల్లలు అంగన్వాడికి వస్తున్నారు, అంగన్వాడి కేంద్రం పరిధిలో ఎంతమంది గర్భిణీలు, బాలింతలు ఉన్నారో అని ఆరా తీశారు. పిల్లల బరువు, ఎత్తు వివరాలకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి, అంగన్వాడి పిల్లలకు నాణ్యమైన, పౌష్టికాహారం అందజేయాలని ఆయన సూచించారు. అక్కడ నుండి నేరుగా హనుమాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది, ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల వివరాలు ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్, ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి, అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ ల వివరాలపై ఆరా తీసి, కృత్రిమ గర్భాధారణ నెలకు ఎన్ని అవుతున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. శాఖ పరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షెట్టిపేట కోర్టు విధులు బహిష్కరణ నిరసన

### న్యాయవాదిపై దాడిని ఖండించండి

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాడికోప్పుల కిరణ్ కుమార్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 25 :** హైదరాబాద్‌లోన సోమవారం చంపాపేటలో జరిగిన న్యాయవాది ఎర్ర బాబుపై జరిగిన దారుణమైన దాడి, హత్యను ఖండించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు గాడికోప్పుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలో దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ సభ్యులు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకట్ రాజేశ్వర్,గాండ్ల సత్యనారాయణ,వొజ్జల నళినీకాంత్,అఫ్జల్ బియ్యబానీ,నాయిని సత్య గౌడ్,షఫీక్,గుండారపు పద్మ,సీనియర్ న్యాయవాది కారుకూరి సురేందర్,అక్కల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగులతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దు




**చందుర్తి – మార్చి 26 (ప్రజాబలం దినపత్రిక)**ఆన్లైన్ బెట్టింగులతో యువత జీవితాలు నాశనం చేసుకోవద్దని అప్పుల పాలుఐ ప్రాణాలు కోల్పోవద్దని చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగుల ద్వారా వారి జీవితాలను నాశనం చేసుకుంటూ అప్పుల పాలు అవుతున్నారని ప్రస్తుతం దేశంలో ధనాధన్ ఆటగా పేరొందిన ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో యువత గెలుపోటములపై పందాలు కాయవద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని మీరు ఓమ్ము చేయవద్దని చెడు మార్గాల్లో వెళ్ళవద్దని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలను పర్యవేక్షించాలని ఉన్నత చదువులు చదివి భావి తరాలకు ఆదర్శం కావాలని ఐసిసి నిర్వహించేది క్రికెట్ అనే బెట్టింగ్ తిమింగలాలకు అది పెద్ద వ్యాపారం అని క్రికెట్ బెట్టింగులు చేస్తూ నష్టపోయి ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతూ తమ జీవితాలను అర్థాంతరంగా ముగిసేలా కాకుండా తల్లిదండ్రులకు కడుపుకోత మిగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తున్న పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లలను గమనిస్తూ ఉండాలని వారి ప్రవర్తనలో ఏదైనా మార్పులు కనబడితే తక్షణమే స్పందించి తగు సూచనలు చేయాలని లేదంటే డబ్బుతో పాటు ప్రాణాలు కూడా కోల్పోయే ప్రమాదం ఉందని ఇలాంటి ఆన్లైన్ బెట్టింగులు ఎవరైనా ఆడిన ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని అన్నారు.

## మర్పల్లి లోప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలి

### – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ కు వినతిపత్రంఅంద చేసిన విద్యార్థులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి(మార్చి 25)** వికారాబాద్ జిల్లామర్పల్లి: ఇంటర్మీడియట్ పూర్తి చేసిన తర్వాత డిగ్రీ చదవాలని ఆసక్తి ఉన్నప్పటికీ మర్పల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల లేకపోవడంతో కొంతమంది పేద విద్యార్థులు, యువతులు డిగ్రీ వరకు చదువు కొనసాగించలేక పోతున్నారు, మర్పల్లి మండల కేంద్రము లో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పేద విద్యార్థులు కు కొండంత అండగా ఉంటుదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ కు వినతి పత్రాన్ని స్థానిక యువకులు, నాయకులు కలసి అందచేశారు,దూర ప్రాంతాలకు వెళ్లి చదివే స్తోమత లేక కొంతమంది మహిళలు ఇంటర్ వరకే చదివి దూరంగా ఉంటున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు దీనిపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ మాట్లాడుతూ మర్పల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కొరకు రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గారి దృష్టికి తీసుకెళ్లి కళాశాల మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎలాంటి అభివృద్ధి పనులు అవసరం ఉన్న తమ దృష్టికి తీసుకు వస్తే వాటిని ఉన్నత అధికారులు లేదా స్పీకర్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు వీరేశం, రజినీకాంత్, నగేష్, సాయి, పులుమద్ది శ్రీకాంత్, యాదయ్య, భంతి, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపధ్యక్షుడు గణేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కోటిగరి జగదీశ్వర్ (లడ్డు)కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాచాన్న, శేఖర్ యాదవ్, శివ, నర్సింహులు యాదవ్, వినోద్ స్వామి, రంగారెడ్డి, మారుతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తైబజార్ ను దక్కించుకున్న కనుకుంట్ల సుదర్శన్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ మార్చి 25:**మందమర్రి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం 2025 -26 ఆర్థిక సంవత్సరమునకు సంబందించి తై బజార్ బహిరంగ వేలమును నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఈ వేలం పాటలో కనుకుంట్ల సుదర్శన్, ఆడెపు వేణు, మద్దెల సంజీవ్, మద్ది వేణుగోపాల్, మహమ్మద్ ముస్తఫా, రాకం సంతోష్, దుద్దెల తిరుపతి లు పాల్గొనగా పై వారిలో అందరికన్నా అధికంగా వేలం పాట పాడి రూ.4,73,200.00 లకు కనుకుంట్ల సుదర్శన్ తై బజార్ హక్కులు సొంతం చేసుకున్నాడని కమీషనర్ రాజలింగు తెలిపారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ





**వేములవాడ - మార్చి 25 (ప్రజాబలం దినపత్రిక)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయిన బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. రాజరాజేశ్వర స్వామి దర్శనం అనంతరం బద్ది పోచమ్మ కు బోనాలు సమర్పించేందుకు బారులు తీరారు దీంతో ఆలయంలో పాటు పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. అమ్మవారి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్లో భక్తులు నిలబడి దర్శించుకుంటున్నారు.

# మత సామరస్య రంజాన్ ఇఫ్తార్ విందు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 మార్చి 2025** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీ రోడ్డు నంబర్ 4లో గల కమ్యూనిటీ హాల్ నందు ఫాజిల్, ఆమీర్, మొజాహిద్ ల ఆద్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భముగా హిందూ ముస్లింలు కలసి కట్టుగా సోదర భావంతో మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి హాజరు కాగా స్థానిక మాజి మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, లక్ష్మీనారాయణ, తాజుద్దీన్, బి.ఆర్.ఎస్ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపా రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, ముత్తంగి లక్ష్మయ్య, ఏర్పుల శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, ఉపేందర్నాథ్ రెడ్డి, రామ సుబ్బా రెడ్డి, బుద్దోలు బాబు, మాల్యాద్రి నాయుడు, దిలీప్, కిరణ్ యాలాల, జై, సుమనళిని, సుమన్, బొడ్డు శ్రీధర్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, శ్రీనివాస్ చారి, తిరుపతి, యాలాల బెన్నీ, హరి, రేఖ, తిరుపతి, చందు, విష్ణు తది తరులు పాల్గొన్నారు.



# సమస్యల వలయంగా అంజలీ గార్డెన్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 25 మార్చి 2025** ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా గుడ్ మార్నింగ్ మణికొండ పెరిట భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మంగళవారం రోజున అంజలీ గార్డెన్ వీదులలో తిరిగి సేకరణలో భాగంగా లాంకో హిల్స్ సమీపంలో ఉన్న 132 కె.వి సబ్ స్టేషన్ ప్రక్కన వస్తున్న టీం ఫోర్ బహుళ అంతస్తుల సముదాయం వారు సరియైన సాంకేతిక పద్ధతులు అవలంబించ కుండా డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన కారణంగా ఇప్పటికీ నాలుగు సార్లు రోడ్డు కుంగిపోవడం జరిగింది. ఈ విషయం గూర్చి పలుమార్లు అధికారుల దృష్టికి తెచ్చి నప్పటికీ తూతూ మంత్రగా రోడ్డుపై ప్యాచ్ వర్క్ చేసి మ మః అనిపించుకొన్న కారణంగా మొత్తం రోడ్డంతా గుంతల మయంగా ఉంది. హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు ఒక నిర్ణీత సమయం లేకుండా ఇష్టం వచ్చినప్పుడు నీళ్లు వదులుతున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పుప్పాలగూడ మెయిన్ రోడ్డు నుంచి అంజలి గార్డెన్స్ మీదగా లాంకో హిల్స్ తదితర ప్రాంతాలకు వచ్చి వెళ్లే వాహనాల సంఖ్య గణనీయంగా ఉండడంతో స్థానికులు తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా హనుమాన్ గుడి వద్ద తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకుంటోంది. ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడం కొరకు స్కూల్ మరియు ఆఫీస్ పని వేళల్లో వన్వే ట్రాఫిక్ నిర్వహించడం, స్పీడ్ బ్రేకర్లు వేయడం మరియు భారీ వాహనాలకు అనుమతి ఇవ్వకపోవడం లాంటి చర్యల వల్ల కొంతమేర స్థానికులకు ఉపశమనం కలుగుతుంది. వారాంతపు సంత పుప్పాలగూడ మెయిన్ రోడ్ లో ఉన్న ఇండ్ల గేట్లు ముందు ఉన్న స్థలంలో తమ వ్యాపార కార్యక్రమాలు సాగిస్తున్న కారణంగా స్థానికులకు ఇళ్లలోంచి బయటికి రావాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇళ్లుగల వారు చెత్తను పోగుచేసి వీది చివర వేయడం, అట్టి చెత్త వెంట వెంటనే తీయకుండా వారంకు ఒకసారి తీయడం వలన దుర్గందంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారు. వీధి దీపాలు సరిగా వెలుగడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఏ రకమైన నోటీసు గానీ సమాచారం గానీ ఇవ్వకుండా ప్రస్తుతం మార్కెట్ ధరలానుసారం ఇంటి పన్ను విపరీతంగా పెంచిన కారణంగా స్థానికులు మున్సిపాలిటీ చర్యలను విమర్శిస్తున్నారు. పై విషయాలు మున్సిపాలిటీ వారి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చర్యలు చేపట్టే లేదని స్థానికులు వాపోయారు. కావున సమస్యలకు పరిష్కార దిశగా సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టాలని మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేందర్నాథ్ రెడ్డి, గోరుకంటి విఠల్, కిరణ్ యాలాల, బండమీది మల్లేష్, కందాడ ప్రవీణ్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రమణ మూర్తి తది తరులు డిమాండ్ చేస్తున్నారు.



# టీటీడీకి రూ.10.11 లక్షలు విరాళం

తిరుమల, మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి చెందిన గౌరవ్ ఐరెన్ అనే భక్తుడు మంగళవారం శ్రీవేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్టుకు రూ.10,11,111/- విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## పత్రిక ప్రకటన

ఇందు మూలంగా ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా, నేను ఎన్నాం రవీందర్,తండ్రి అనంతరాములు,నివాసం ఇ నం.1-1-16/1. ఆత్మకూర్ బేస్ సదాశివపేట,సంగారెడ్డి జిల్లా. తేదీ,24-03-2025 సోమవారం నాడు నేను బైక్ మీద వెలుచుండగా సదాశివపేటలో మార్గ మధ్యంలో నా యొక్క 150 గజాల ప్లాట్ (గ్రామం బుదేర,మండలం మునిపల్లి,జిల్లా సంగారెడ్డి.లోని సర్వే నం 105/ఈ, ప్లాట్ నం 33.డాక్యుమెంట్స్ నం,871/2011) గల ఒరిజినల్ డాక్యుమెంట్స్ పడిపోయినవి, కావున ఎవరికైనా లభించిన యెడల నాకు సమాచారం లేదా నా అడ్రస్ కు పోస్టు చేయగలరని కోరుచున్నాను.

ఇట్లు.
యెన్నం రవీందర్.
సెల్:9347093165
ఇ నం.1-1-16/1.ఆత్మకూర్ బేస్ సదాశివపేట,సంగారెడ్డి జిల్లా.

# ఆన్ లైన్ బెట్టింగ్ లతో జీవితం పాడు చేసుకోవద్దు

## - మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 25 (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ లకు యువత అలవాటు పడవద్దు అని అందోల్ జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు, అన్నారు, ఈజీగా డబ్బులు సంపాదించుకునేందుకు కొందరు, క్రికెట్ బెట్టింగ్ వైపు యువత ముగ్గు చూపుతున్నారని, మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు అన్నారు, ముఖ్యంగా (ఐపీఎల్)క్రికెట్ వేళ విపరీతంగా డబ్బులు చేతులు,మారుతూంటయి,ఎవరో ఒకరు డబ్బులు గెలుచుకున్నారనీ,వెర్రితనంతో, ఆవలలో పడి కొన్ని కుటుంబలు, రోడ్డుపైన పడి ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు,రసవత్తరంగా సాగె క్రికెట్ మ్యాచిలను చూసి యూవత ఎంజయి చేయండి కానీ ఆన్లైన్ బెట్టేగుకు జోలీకి వెళ్ళకండి బెట్టింగ్ బుతాన్ని తరిమి కొట్టెందుకు, ముందుకు రావాలన్నారు,ఎవరైనా బెట్టింగ్ ఆడితే స్థానిక జోగిపేట పోలీస్ స్టేషన్లో పేర్యాదు చేయాలన్నారు

# కోర్టు ఆవరణలో చలివేంద్రం ప్రారంభం

## ప్రారంభించిన న్యాయమూర్తి శ్రీమతి ధనలక్ష్మి



**అందోల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 25 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా: జోగిపేట సివిల్ కోర్టు ఆవరణలో సోమవారం న్యాయమూర్తి, శ్రీమతి ధనలక్ష్మి, చలివేంద్రాన్ని ప్రారంభించారు, కోర్టు ఆవరణలో లిటిల్ పబ్లిక్ కొరకు, మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో, జూనియర్ సివిల్ న్యాయమూర్తి, శ్రీమతి ధనలక్ష్మి,ప్రారంభించిన కార్యక్రమంలో, బార్ అసోసియేషన్, అధ్యక్షులు పి సంగమేశ్వర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి గౌడ్,ఏజిపి షంషర్ బె, మరియు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# విధులను బహిష్కరించి న్యాయవాదులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చ్ 25 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి.హైదరాబాద్ న్యాయవాది ఇజ్రాయిల్ పై జరిగిన దాడి దాడిని ఖండిస్తూ మంగళవారం నాడు సంగారెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు అందరూ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భార్ ఆసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది ఇజ్రాయిల్ ని హత్య చేసిన దుండగుడిని వెంటనే శిక్షించాలని మరియు ఆ దుండగులు తరఫున న్యాయవాదులు ఎవరు వాదించకూడదని మరియు వెంటనే న్యాయవాదులు రక్షించటం తీసుకురావాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భార్ ఆసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంబరీష్, కార్యవర్గ సభ్యులు లలిత, వినోద్ మరియు సంగారెడ్డి బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు

# రంజాన్ కిట్ల పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి



**సంగారెడ్డి నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 25(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా కిట్లను పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి,ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని రంజాన్ పండుగకు ముస్లింలకు తన వంతు సహాయంగా,తన సొంత డబ్బులతో రంజాన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో, అల్లాపై ఉండే తమ యొక్క భక్తి శ్రద్ధలను చూపుతారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం, చోటు బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి.

## చట్టబద్దంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 25** : నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది.

సిపి గారు మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, %౦ఎ, ౯% కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు

ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు,బాధితులకు కేటాయించాలి,రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి.అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు.గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి,గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బంది కి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు.

ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్.,పెద్దపల్లి డిసిపి కరుణాకర్,అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,ఏఓ శ్రీనివాస్,సీఐ లు,వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు బెదిరించడంతో చందాలు ఇస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేసిన ఆరోపణలను నిశితంగా కాంగ్రెస్ నాయకులు ఖండించారు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ మార్చి 25 :** మంచిర్యాల గోదావరి రోడ్ లో నిర్మించిన మహాప్రస్థానం నిర్వహణ కోసం స్వచ్ఛందంగా ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చామని కుల సంఘాల నేతలు స్పష్టం చేశారు. మంగళవారం మీడియా సమావేశంలో కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ... ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు బెదిరించడంతో చందాలు ఇస్తున్నామని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు చేసిన ఆరోపణలను నిశితంగా ఖండించారు.సకల సౌకర్యాలతో ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకుని నాలుగు ఎకరాల్లో మహాప్రస్థానంను నిర్మిస్తే అక్కసు ఎందుకని దివాకర్ రావును మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ ప్రశ్నించారు.నాడు నువ్వు స్మశాన వాటిక నిర్మాణం కోసం చందాలు ఎందుకు వసూలు చేశావని నిలతీశారు.మహాప్రస్థానం నిర్వహణ కోసం ప్రజల భాగస్వామ్యం కావాలనే ఉద్దేశ్యంతో మంచిర్యాల సంక్షేమ సంఘం పేరిట కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎమ్మెల్యే మంచి నిర్ణయాలను దురుద్దేశకంగా తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమని అన్నారు.ఎమ్మెల్యే బెదిరించాడనే ఆరోపణలు సత్యదూరమని ఆర్య వైశ్య సంఘం నాయకుడు అప్పాల రాము అన్నారు. స్వచ్ఛందంగా ఆర్థిక సహాయం చేయడానికి సంఘం సభ్యులు ముందుకు వచ్చారని అన్నారు.ప్రజా సేవ చేయడంలో మార్వాడీ సమాజం ఎప్పుడు ముందు వరుసలో నిలుస్తోందని అందులో భాగంగానే మహాప్రస్థానం నిర్వహణకు చందాలు ఇవ్వడానికి ముందుకు వచ్చామని మార్వాడీ సమాజ్ నాయకుడు పవన్ తెలిపారు.

## గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందాలన్నదే బిజెపి లక్ష్యం.

## బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి.



**వేములవాడ రూరల్,( ప్రజాబలం ) ప్రతినిధి:-** మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం పాజుల్ నగర్ గ్రామంలో 15 లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణం పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత - తిరుపతి. కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా మంజూరు చేసిన సిసి రోడ్డు రహదారిని గ్రామస్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత- తిరుపతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందని, కేంద్ర ప్రభుత్వం లక్ష్యాన్ని శరవేగంగా ముందుకు తీసుకువెళ్లి, గ్రామాలను అభివృద్ధి చేయాలని మన పార్లమెంటు సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దృఢ సంకల్పంతో ఉన్నారని, బండి సంజయ్ గతంలో గ్రామానికి వచ్చినప్పుడు ఇచ్చిన వాగ్దానం మేరకు గ్రామాలలో సిసి రహదారులు మంజూరు చేయించారని, వేములవాడ రూరల్ మండలంలో 1,04 లక్షలు( కోటి నాలుగు లక్షల రూపాయలు) మంజూరు చేసి గ్రామాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నారని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేయడానికి ఆయన సహకారంతో మనం అందరం కలిసికట్టుగా ముందుకు వెళ్దామని ఆయన తెలియజేశారు. ఎంపీ నిధుల మంజూరు కి కృషిచేసిన వేములవాడ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ కు, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాఘవ, బిజెపి పార్టీ నాయకులు కొండవేని బుచ్చయ్య, బోగోజు అరుణ్, చిందంకుమార్, బూత్ అధ్యక్షులు కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు బైరగోని నరేష్, పోగుల రాకేష్, ఏదోన్నాకల మధుకర్, ఎగుర్ల రాజు, బొక్కెన వెంకటేశం, శ్రీనివాస్, సాయిలు, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ ఇచ్చింది

## కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే

ముంబయ్ మార్చి 25 మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే పై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆదివారం జరిగిన కామెడీ షోలోకమ్రా మాట్లాడుతూ.. థాణే నుంచి వచ్చిన ఓ నాయకుడు.. బీజేపీతో చేతులు కలిపి శివసేనను చీల్చేశాడని, అతడు దేశద్రోహి అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు మహా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు. కమెడియన్ వేసిన సెటైర్ తనకు అర్థమైందని, అయితే దేనికైనా పరిమితి ఉండాలని వ్యాఖ్యానించారు.బీబీసీ మరాఠీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో షిండే మాట్లాడుతూ.. 'ప్రతీ వ్యక్తి ఒక నిర్దిష్ట స్థాయిని కొనసాగించాలి. లేదంటే చర్య ప్రతిచర్యకు కారణమవుతుంది. భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛ (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) ఇచ్చింది. కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది. నాపై ఇలాంటి సెటైర్లు వేయడానికి కమ్రా సుపారి తీసుకున్నట్లు ఉంది' అని షిండే వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ముఖ్యమని.. కానీ వేరే వారి తరఫున ఇతరుల గురించి ఇలా తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు.

## ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు.

### కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన.

### హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతలపై సలహాలు అందించాలి.

### టోకెన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలి.

### ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్.



**రాజన్న సిరిసిల్ల( ప్రజాబలం) ప్రతినిధి:-** యాసంగి సీజన్ నందు జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, అదనపు కలెక్టర్ ఖీ మ్యా నాయక్ తో కలిసి ధాన్యం కొలుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో తాసిల్దార్ ఆధ్వర్యంలో హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి పంట కోతల సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలపై సలహాలు అందించాలని, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారుల టోకెన్ విధానంలో ప్రణాళిక ప్రకారం పంట కోతలు జరిగేలా చూడాలని అన్నారు. రైతులంతా ఒకేసారి ధాన్యం తీసుకొని వచ్చి ఇబ్బంది పడకుండా జాగ్రత్త పడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు ఎప్పుడూ ధాన్యం తీసుకొని రావాలో షెడ్యూల్ రూపొందించి రైతులకు సమాచారం అందించాలన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ధాన్యం క్లీన్ చేయడం, ఆరబెట్టడం వంటి అంశాలను రైతులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ప్యాడి క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు మొదలు వసతులు కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలుగు సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవికాలం దృష్ట్యా తాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని, చల్లని త్రాగునీరు ఎల్లప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని ఆయన అన్నారు. కొనుగోలు సమయంలో రైతులకు వడ దెబ్బ తగిలి అవకాశాలను నివారించాలని అన్నారు. వడ దెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాట్లు చేయాలన్నారు.

వేయింగ్ యంత్రాలను తేమయంత్రాల పనితీరు చెక్ చేసి సర్దిపై చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారిగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్ని సంచులు, అకాల వర్షాల నుంచి ధాన్యాన్ని కాపాడేందుకు వీలుగా టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు ఉండేలా చూడాలన్నారు.

ధాన్యం తరలింపుకు అవసరమైన వాహనాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపుకు ఎక్కడైనా ట్రాక్టర్లను వినియోగిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని, లారీలలో మాత్రమే ధాన్యం తరలింపు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలుపై ఫిర్యాదుల నమోదుకు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేకంగా ఒక నెంబర్ కేటాయించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పిల్ల పార్వ సరఫరాల సంస్థ మేనేజర్ రజిత, జిల్లా పౌర సరఫరాల అధికారి వసంతలక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, డి ఎం మార్కెటింగ్ ప్రకాష్, డి. సి. ఓ. రామకృష్ణ, వ్యవసాయ అధికారి రామారావు, తూనికలు కొలతల అధికారి రూపేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒకే దేశం-ఒకే ఎన్నిక కమిటీ పదవీకాలం పొడిగింపు

న్యూ ఢిల్లీ మార్చి 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఒకే దేశం-ఒకే ఎన్నిక కోసం ఏర్పాటు చేసిన పార్లమెంటరీ కమిటీ పదవీకాలాన్ని పొడిగించేందుకు లోక్‌సభ మంగళవారం ఆమోదం తెలిపింది. కమిటీ పదవీకాలం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి వారం తొలి రోజు వరకు ఉండనున్నది. ఉమ్మడి పార్లమెంటరీ కమిటీ చైర్మన్ పీపీ చౌదరి లోక్‌సభలో కమిటీ పదవీకాలాన్ని పొడిగించే తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టగా.. వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు. రాజ్యసభ నుంచి కొత్త సభ్యుడికి కూడా పార్లమెంటరీ కమిటీలో స్థానం కల్పించినట్లు లోక్‌సభ సెక్రటరీ జనరల్ సభకు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే.దాంతో 39 మంది సభ్యుల కమిటీలో ఓ పోస్టు ఖాళీ కావడంతో కొత్తగా సభ్యుడికి చోటు కల్పించారు. దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు తీసుకువచ్చిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఈ బిల్లు భారత రాజ్యాంగ మూల స్వరూపానికి భంగం కలిగించేలా ఉందని.. జేపీసీకి బిల్లును పంపాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. దీంతో 39 మంది ఎంపీలతో జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేసేందుకు ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోక్‌సభ 27 మంది, రాజ్యసభ నుంచి 12 మంది ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. కమిటీకి బీజేపీ ఎంపీ పీపీ చౌదరి నేతృత్వం వహిస్తున్నారు.మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాలా, మనీశ్ తివారీ, ప్రియాంక గాంధీ, బన్సూరి స్వరాజ్, సంబిత్ పాత్రాతో పాటు పలువురు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీ కాల పరిమితి ఏప్రిల్ 4తో ముగియనున్నది. బిల్లుపై ఇంకా చర్చించాల్సిన అవసరం ఉందని సంబంధిత అధికార వర్గాలు తెలిపాయి. ఈ విషయంలో ఇప్పటికే న్యాయ నిపుణులతో కమిటీ చర్చలు జరిపింది. సుప్రీంకోర్టు మాజీ సీజేఐలు జస్టిస్ యూయూ లలిత్, జస్టిస్ రంజన్ గొగోయ్, ప్రముఖ న్యాయవాది హరీశ్ సాల్వే, ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఏపీ షా కమిటీ ఎదుట హాజరైన అభిప్రాయాలను తెలిపారు.

# ఇందిరా మహిళాశక్తి పథకం తో

# మహిళలకు ఆర్థిక ప్రగతి



ప్రజాబలం రాజన్న సిరిసిల్ల, మార్చి- 25 మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ నిలదొక్కుకునేందుకు మార్గం సుగమం చేసింది. పలువురు మహిళలు జిల్లాలో వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళు న్నారు.

**స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు వడ్డీలేని రుణాలు**

**మహిళామణులు ఆర్థికంగా ఎదిగేందుకు మార్గం సుగమం**

**రూ. 105 కోట్ల రుణాలు మంజూరు**

**బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం సాధన**

**శ్రీనిధి కింద 58 కోట్ల రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం పూర్తి**

**జిల్లాలో పలు యూనిట్ల స్థాపన తో వారి జీవితాల్లో వెలుగులు**

### రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించి, దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి ప్రారంభించి, పథకానికి జిల్లాలో శ్రీకారం చుట్టారు.

### విభిన్నమైన యూనిట్లు స్థాపించి..

ఇందిరా మహిళాశక్తి కింద జిల్లాలోని ఆయా మండలాల్లో వివిధ యూనిట్లు ఏర్పాటు చేశారు. విభిన్నమైన వ్యాపార యూనిట్లు స్థాపించి దముందుకు సాగుతున్నారు. డెయిరీ యూనిట్, కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్ మిల్, మదర్ యూనిట్ (పెరటి కోళ్ల పెంపకం) కుట్టు మిషన్ కేంద్రం, బేకరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, ఈవెంట్ మేనేజ్ మెంట్, మొబైల్ టిఫిన్ సెంటర్, చట్నీస్ అండ్ స్నాక్స్, మిల్లెట్స్ పౌడర్, రిటైల్ ఫిష్ ఔట్లెట్లు ఏర్పాటు చేసి, తమ వ్యాపారాలు చేస్తున్నారు. ఒక్కొకరికి వారి వ్యాపారాన్ని దృష్టిలో పెట్టుకొని రూ. లక్ష నుంచి రూ. పది లక్షల వరకు రుణాలు ఇవ్వగా, దిగ్విజయంగా ముందుకు సాగుతున్నారు. ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబానికి అండగా నిలుస్తున్నారు.

**వివిధ యూనిట్లకు రూ. 105 కోట్ల రుణాలు మంజూరు**

**బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం సాధన**

**శ్రీనిధి కింద 58 కోట్ల రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం పూర్తి**

వివిధ ఎంటర్ ప్రైజెస్ లు రూ. 100 కోట్ల 91 లక్షలతో మొత్తం 5,123 యూనిట్లు, పాడి గేదెల యూనిట్లు రూ. కోటి 57 లక్షలతో 185 యూనిట్లు, పెరటి కోళ్ల పెంపకం రూ. 93 లక్షలతో 621 యూనిట్లు, మదర్ యూనిట్స్ రూ.31 లక్షలతో 9 యూనిట్లు, మొబైల్ ఫిష్ ఔట్ లెట్ రూ. 10 లక్షలతో, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ రూ. 98 లక్షలతో 53 యూనిట్లు, మిల్క్ పార్లర్ రూ. 7.50 లక్షలతో మూడు యూనిట్లు, క్యాంటీన్ లు రూ. 8 లక్షలతో మూడు యూనిట్లు, రూ. 3 లక్షలతో ఈవెంట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటు చేశారు.

### మహిళలకు మంచి అవకాశం..

మహిళామణులు ఆర్థికంగా రాణించేలా.. వృద్ధిలోకి వచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తుంది. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చాలా మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి.



ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ.

### ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలి..



సందీప్ కుమార్ ఝా, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల.

ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులైన మహిళలందరూ ఒక ప్రణాళిక తో, మార్కెట్ డిమాండ్ ననుసరించి ఈ పథకాన్ని వినియోగించుకొని ఆర్థికంగా బలపడాలి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ స్వయం సమృద్ధి సాధించాలి.

### ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా..

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళు న్నాము. జిల్లాలోని ఆయా గ్రామాల్లో అర్హులైన మహిళలకు ఇందిరా మహిళా శక్తి కింద బ్యాంక్ ల నుంచి రుణాలు ఇప్పిస్తున్నాము.



శేషాద్రి, డీఆర్డీఓ.

### పాల ఉత్పత్తులతో ఆదాయం..



రాష్ట్ర ప్రభుత్వం, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ చొరవ సహకారంతో నాకు రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. డెయిరీ యూనిట్ ను రుద్రవరంలో ఏర్పాటు చేసుకున్న. పాలు, పెరుగు ఇతర పదార్థాలు విక్రయిస్తున్న. నెలకు దాదాపు రూ. 15 వేల దాకా ఆదాయం వస్తుంది. నాకు అవకాశం కల్పించిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ గారికి కృతజ్ఞతలు.

*వంకాయల సరిత, డెయిరీ యూనిట్ నిర్వాహకురాలు, రుద్రవరం.*

### మా కుటుంబానికి ఆర్థిక భరోసా..



రాష్ట్ర ప్రభుత్వం నాకు ఇందిరా మహిళా శక్తి కింద రూ. రెండు లక్షల రుణాన్ని పొందాను. సంకేపల్లిలో ఆయిల్ మిల్ ఏర్పాటు చేసుకున్న. నువ్వుల, పల్లి, ఇతర నూనె పదార్థాలు విక్రయిస్తున్న. కరెంటు బిల్, ఇతర ఖర్చులు పోను నెలకు రూ. 10 వేల దాకా ఆదాయం వస్తుంది. ఈ యూనిట్ ఏర్పాటు చేయడంతో నా కుటుంబానికి నా వంతుగా ఆర్థికంగా భరోసాగా నిలుస్తున్నాను. నాకు చేయూత నిచ్చిన వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు ధన్యవాదాలు.

పసికంటి రాజమణి, ఆయిల్ మిల్ నిర్వాహకురాలు సంకేపల్లి.

### కోడి పిల్లలు పెంచుతున్నాం..




ఇందిరా మహిళా శక్తి కింద రూ. లక్ష రుణం తీసుకున్న. దానితో మా వ్యవసాయ పొలం వద్ద ఉన్న షెడ్ లో పెరటి కోడి పిల్లలు తీసుకు వచ్చి పెంచుతున్నాము. ఒక్కో పిల్లను 35 రూపాయలకు కొనుగోలు చేసి, 45 రోజులపాటు పెంచి దానిని రూ.100 కు విక్రయిస్తున్నాము. వ్యాక్సిన్లు, దాణా ఇతర ఖర్చులు మినహా మాకు దాదాపు రూ. 30వేలకుపైగా మిగులుతున్నాయి.

*ఆలూరి ప్రేమల, మదర్ యూనిట్ నిర్వాహకురాలు, గోపాల్ రావుపల్లె.*

### సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..




నా పేరు టేకుమల్ల లక్ష్మి. మా మహిళా సంఘం పేరు శ్రీ సాయిరాం. నాకు మా సంఘం తరపున రూ. మూడు లక్షల రుణం ఇందిరా మహిళా శక్తి కింద అందింది. దీనితో మొబైల్ క్యాంటీన్ కొనుగోలు చేశాము. రద్దీ ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో ఏర్పాటు చేసి మా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాము. నిర్వహణ, ఇతర ఖర్చులు పోను మాకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు ఆదాయం సమకూరుతుంది. మాకు రుణాలు అందించిన సీఎం రేవంత్ రెడ్డి, సహకరించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు కృతజ్ఞతలు.

*టేకుమల్ల లక్ష్మి, మొబైల్ క్యాంటీన్ నిర్వాహకురాలు, తంగళ్ళపల్లి.*

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com